Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 178 పేజీలు - 08

శుక్రవారం, సెప్టెంబర్ 22, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## కమ్యూనిస్టు పార్టీలకు కాంగ్రెస్ కూడా

# హ్యాండిచ్చిందా.?

## ఇక ఒంటరి పోటీనే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో కమ్యూనిస్టు పార్టీల నేతలు పొత్తుల కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలించం లేదు. బీఆర్ఎస్‌తో పొత్తు ఖాయం అని కనీసం రెండు పార్టీలకు చెరో రెండు సీట్లు అయినా కేసీఆర్ కేటాయిస్తారని ఆశపడ్డారు. మునుగోడు ఉపఎన్నికల్లో తమ మద్దతుతోనే గట్టెక్కారన్న కృతజ్ఞత చూపిస్తారని అనుకున్నారు. కానీ కేసీఆర్ మాత్రం రాజకీయాల్లో అలాంటివేమీ వర్కవుట్ కావని జాబితా ప్రకటనతో స్పష్టం చేశారు. దీంతో కమ్యూనిస్టులు కాంగ్రెస్ వైపు చూశారు. ఆ పార్టీతో చర్చలు జరిపారు. కానీ ఆక్కడా సానుకూల స్పందన రాలేదని తెలుస్తోంది. దీంతో రెండు కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోటీ చేయాలని భావిస్తున్నాయి.

### పొత్తుల ఆశలు వదిలేసుకుంటున్న కామ్రేడ్స్

తెలంగాణ రాజకీయాల్లో కామ్రేడ్ ల పొత్తు రాజకీయం ఎటూ తేలడం లేదు. రాబోయే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం పార్టీలు కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుంటాయని పెద్దఎత్తున ప్రచారం జరుగుతున్నా

6లో

## ఉగ్రవాదుల అడ్డా

# కెనడా

## భారత్ తీవ్ర విమర్శలు



- కెనడా ప్రభుత్వంపై భారత విదేశాంగ శాఖ తీవ్ర విమర్శలు
- ఉగ్రవాదులకు అడ్డాగా కెనడా మారుతోందని మండిపాటు
- భద్రత కోసమే కెనడియన్లకు వీసాలు నిలిపివేసినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య భారత్, కెనడాల మధ్య ప్రస్తుతం చెలరేగిన దుమారానికి కారణమైన విషయం తెలిసిందే. నిజ్జర్ హత్య వెనక భారత ఏజెంట్ల పాత్ర ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆ దేశ పార్లమెంటు హౌస్ ఆఫ్ కామన్స్‌లో చేసిన వివాదాస్పదమైన వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితికి కారణమయ్యాయి. అయితే ఈ వివాదంపై కెనడా తీరును ఎండగడుతూ కేంద్ర విదేశాంగ శాఖ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. ఈ సందర్భంగానే కెనడా వాసులకు భారత్ వచ్చేందుకు వీసాలు నిలిపివేసిన విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఖలిస్థానీ వ్యవహారంపై కెనడా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రవర్తనపై భారత్ మరోసారి తీవ్ర విమర్శలు చేసింది. తీవ్రవాదులు,

6లో

## ప్రభుత్వ పాఠశాలల్లో

# ఐబి సిలబస్

- ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో విద్యాప్రమాణాలు పెంపొందించడానికి ముఖ్యమంత్రి జగన్ సర్కార్ చర్యలు చేపట్టింది. అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించేలా ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఇప్పటికే నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించింది. ఇందు కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది జగన్ సర్కార్. పేద విద్యార్థులను గ్లోబల్ స్థాయిలో సగర్వంగా నిలబెట్టేందుకు మహత్తర యజ్ఞాన్ని తలపెట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నేషనల్ బకలారియెట్ సిలబస్ అమలు చేసేందుకు రెడీ

6లో

## చంద్రబాబును

# జైల్లో అంతం చేసే కుట్ర

## - మా అనుమానాలు బలపడుతున్నాయని లోకేష్ వ్యాఖ్య

- చంద్రబాబు భద్రతపై లోకేష్ ఆందోళన
- జైల్లో ఖైదీ చనిపోయాడంటూ ట్వీట్ చేశారు
- జైల్లో అంతం చేయడానికే అరెస్ట్ చేయించారన్న లోకేశ్
- చంద్రబాబుకు జైల్లో హాని తలపెట్టేలా కుట్ర చేస్తున్నారని ఆరోపణ
- చంద్రబాబుకు ఏం జరిగినా జగన్ దే బాధ్యత అని వ్యాఖ్య



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏం జరిగినా

6లో

## రుణమాఫీకి మరో

# వెయ్యి కోట్లు విడుదల

- రూ.1.20 లక్షల రుణాలున్న రైతుల ఖాతాల్లో జమ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రైతు రుణమాఫీ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ. లక్ష లోపు రుణాలున్న రైతులకు మాఫీ పూర్తయింది. తాజాగా ఈ పథకం కోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 1,000 కోట్లు విడుదల చేసింది. రూ. 1.20 లక్షల రుణాలున్న రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 99,999 చొప్పున డబ్బులు జమ చేసింది. దీంతో వీరందరికీ రుణమాఫీ ద్వారా లబ్ధి చేకూరినట్లు అయింది. తెలంగాణలో రుణమాఫీ పథకం ద్వారా మొత్తం 29.61 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. వీరిలో ఇప్పటికే 21.35 లక్షల మంది రైతులకు రుణాలు మాఫీ అయ్యాయి. వీరి కోసం ప్రభుత్వం

6లో

## అధికారమే లక్ష్యంగా

# తెలంగాణ కాంగ్రెస్ సెట్ రైట్

- తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాపై కుస్తీ
- ఢిల్లీలో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ మీటింగ్
- అసంతృప్త స్వరాలు తగ్గించే యత్నం
- ఎల్బీనగర్ పై మధుయాష్కీ ఆశలు



న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికలు సమీపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏ అవకాశాన్ని కూడా జార విడుచుకోకూడదని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగానే అంతర్గత స్వేచ్ఛకు కొన్ని హద్దులు నిర్ణయిస్తున్నది. గతంలో సానుకూల పవనాలు ఇచ్చినప్పుడు నేతల తీరు వల్ల చేజేతులా అధికారాన్ని ఎలా కోల్పోయారో కాంగ్రెస్ పార్టీ పెద్దలకు తెలుసు. దానివల్ల ఎటువంటి

6లో

## డబుల్ బెడ్రూము ఇళ్ల కోసం

# ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దని మంత్రి కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ శివారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ లో రెండో విడత డబుల్ బెడ్రూము ఇళ్ల పంపిణీని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. హైదరాబాద్ లో కట్టిన లక్ష రెండు పడక గదుల ఇళ్లలో

6లో



## చంద్రబాబు కస్టడీ పిటిషన్ వాయిదా

### - మరో కేసులో 5 రోజుల కస్టడీ కోరిన సీఐడీ

- చంద్రబాబు కస్టడీ పిటిషన్ మరోసారి వాయిదా
- మరో పిటిషన్ దాఖలు చేసిన ఏపీ సీఐడీ
- ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో 5 రోజుల కస్టడీ కోరుతూ పిటిషన్



విజయవాడ (ప్రశ్న న్యూస్) టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సీఐడీ కస్టడీ పిటిషన్‌పై తీర్పు మరోసారి వాయిదా పడింది. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడిని 5 రోజుల కస్టడీకి కోరుతూ సీఐడీ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. విజయవాడ ఏసీబీ కోర్టులో బుధవారం (సెప్టెంబర్ 20) ఈ పిటిషన్‌పై వాదనలు పూర్తయ్యాయి. ఈ పిటిషన్‌పై అప్పుడే తీర్పు వెలువడుతుందని భావించగా ఇరుపక్షాల

6లో

## మొబైల్ అలర్ట్ మెసేజ్‌తో భయపడిన జనం

### - క్లారిటీ ఇచ్చిన కేంద్రం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గురువారం దేశావ్యాప్తంగా మొబైల్ ఓ మెసెజ్ వచ్చింది. ఈ మెసెజ్ తో పాటు సౌండ్ కూడా వచ్చింది. ఇది టెలికమ్యూనికేషన్ డిపార్ట్ మెంట్ నుంచి ఎమెర్జెన్సీ వచ్చింది. ఇది వస్తే బీప్ సౌండ్ తో ఈ మెసేజ్ లు వచ్చాయి. ఈ మెసేజ్

6లో



## సొంత పార్టీ నేతలపైనే

# రాములమ్మ ఆగ్రహం

### - తలనొప్పిగా అసంతృప్తులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బీజేపీలో అసంతృప్తులు ఆ పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారుతున్నాయి. గతంలో ఈటల వర్సెస్ బండి సంజయ్ వ్యవహారం నడిచిందనేది బహిరంగ రహస్యం. రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో వివాదం సద్దుమణిగింది. అంతలోపే విజయశాంతి, ఈటల రాజేందర్ మధ్య విభేదాలు రచ్చకెక్కాయని ఆ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా విజయశాంతి ట్విటర్ వేదికగా చేసిన వ్యాఖ్యలు

6లో

# సర్వవిఘ్నులు తొలగాలి

## - గణనాథుని సేవలో రఘునాథ్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళ ల మందరిపై ఉండాలని సర్వవిఘ్నులు తొలగాలని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. గురువారం షేక్ పేట్ లోని ద్వారకా నగర్ హనుమాన్ టెంపుల్,హాఫిజ్ పేట్ లోని ప్రకాష్ నగర్,మియాపూర్ న్యూ కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మ%శీ%డపాలల్లో గణేషుడుకి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా మండపల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమకాంత్, ధరణీ,తలారి రాకేష్,సాయి కుమార్,విశాల్ సింగ్, భరత్ యాదవ్,కిరణ్ రెడ్డి,పవన్,చరణ్ రెడ్డి, మండపాల నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవసంబంధాల ఔన్నత్యమే గురజాడ సాహిత్యం



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మానవ సంబంధాలను సూటిగా, శక్తివంతంగా చెప్పడంలో గురజాడ అప్పారావు ఎంతో విజయవంతం అయ్యారని, దాని ద్వారా మానవ సంబంధాల ఔనత్యాన్ని సాహిత్యంలో ప్రతిఫలింపజేశారని హెచ్ సి యు వైస్ ఛాన్సలర్ ఆచార్య బిజె రావు వ్యాఖ్యానించారు. తెలుగు శాఖ, హెచ్ సి యు గురజాడ ఫౌండేషన్ అమెరికా వారి సంయుక్త నిర్వహణలో రెండు రోజుల పాటు జరిగే 'మహాకవి గురజాడ అప్పారావు జీవితం, రచనలు ' జాతీయ సదస్సు ప్రారంభ సభలో గురువారం నాడు హెచ్ సియు వైస్ ఛాన్సలర్ ఆచార్య బిజె రావు ముఖ్యఅతిథిగా పాల్గొని, గురజాడ కథామంజరి పుస్తకం, దార్ల వెంకటేశ్వరరావు నెమలికన్నులు గ్రంథాల్ని ఆవిష్కరించి, గురజాడ సాహిత్యంపై విశేషంగా కృషిచేసిన కీ.శే.వేదగిరి రాంబాబు గారి సతీమణి శ్రీమతి సంధ్యారాణిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ దేశమంటే కేవలం మట్టిమాత్రమేకాదనీ, దేశమంటే మనుషులు కూడా అనే దృష్టితో మానవత్వ పతాకాన్ని ఆవిష్కరించారని అన్నారు. సులభమైన మాటల్లో సూటిగా చెప్పడం గురజాడ అప్పారావు గారు శైలి ప్రత్యేకత అని, పాఠశాలలో చదువుకున్నప్పుడే గురజాడ వారి దేశభక్తి గేయం గుండెల్లో సూటిగా దూసుకుపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రారంభ సభకు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి, మూడుతరాల వారు ఈ సదస్సులో పాల్గొంటున్నారని, యువతకు అధికప్రాధాన్యాన్నిస్తూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురజాడ వారి జీవితంలోని అనేక అంశాలపై మరింత స్పష్టత రావాల్సి ఉందని, ఆయన ప్రయోగించిన ప్రతి పదానికి ఎంతో నేపథ్యం ఉందని ఆచార్య ఏల్చూరి మురళీధరరావు అన్నారు. గురజాడ రచనలపై వాద వివాదాలు , విమర్శలు ఉన్నప్పటికీ , కులం, మత, ప్రాంతాలకు అతీతంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని గౌరవ అతిథిగా పాల్గొన్న డీన్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ ఆచార్య వి.కృష్ణ అన్నారు. విశిష్ట అతిథిగా అమెరికా నుండి పాల్గొన్న గురజాడ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రకాశిక త్రైమాసిక పత్రిక ప్రధాన సంపాదకులు మాట్లాడుతూ గురజాడ వారి జయంతులు, వర్ధంతులు జరుపుకోవడమే కాకుండా వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆయన ఉద్భోధించారు. తర్వాత జరిగిన రెండు సమావేశాల్లో ఆచార్య రెడ్డి శ్యామల, డా.కోయికోటేశ్వరరావు, డా.ఎన్.రజని, డా.ఎన్.మృదుల, డా.పి.నీరజ వివిధ అంశాలపై పత్రాలు సమర్పించారు. తొలిరోజు ముగింపు సమావేశానికి ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా హెచ్ సియు ప్రొ-వైస్ ఛాన్సలర్ ఆచార్య ఆర్. ఎస్. సర్రాజు మాట్లాడుతూ గురజాడ విశ్వమానవ రావాలి అని అన్నారు. సమాపన ప్రసంగం చేసిన సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ అధ్యక్షులు ఆచార్య కె.సునీతారాణి మాట్లాడుతూ ప్రజల భాషల్లో విద్యాబోధన ఉండడం వల్ల అనేకప్రయోజనాలు ఉన్నాయని చెప్పారన్నారు. ఆంగ్లంలోని షేక్స్పియర్, జార్జి బెర్నార్డ్ షాహెన్రీ క్రిష్షన్ లాంటి వారి ప్రభావం కనిపిస్తుందన్నారు. సమాజంలోని రుగ్మతలను విశిష్ట అతిథిగా ఆచార్య అయినవోలు ఉషాదేవి పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య డి.విజయలక్ష్మి, డా.భూక్యతిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి, డా.శంకర్ అనంత, డా.సంగీతరావు, డా.రాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

## -మియాపూర్ కమ్మ సంఘం, సాఫ్ట్వేర్ ఉద్యోగుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## -ఆందోళనకు మద్దతు తెలిపిన బిజెపి నేత మొవ్వా సత్యనారాయణ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొవ్వా సత్యనారాయణ అన్నారు. గురువారం మియాపూర్ కమ్మ సంఘం సాఫ్ట్వేర్ ఉద్యోగుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీలో ఏపీ ప్రభుత్వానికి నీ వ్యతిరేకంగా పెద్దపెద్ద నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.వారికి సంఘీభావంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మువ్వ సత్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా ఎదుర్కోలేక కక్షపూరితమైన, కుట్రలో భాగమేనని దుయ్యబట్టారు. ఎవరని కుట్రలు పన్నిన చంద్రబాబు నాయుడుని రాజకీయంగా ఎదుర్కోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట వెంకటేష్ గౌడ్, దోనేపూడి శివరామకృష్ణ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రాంచరణ్ పరమేశ్, లీల ప్రసాద్, ప్రేమ్చంద్ ,సుబ్బారావు, కోటేశ్వరరావు, సాంబయ్య, గిరి, అశోక్, రాజేష్, ఉదయ్,సురేష్, శైలశ్రీ, రమాదేవి,రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ కు వినతిపత్రం అందజేత.



మంథని( ప్రశ్న న్యూస్) గురువారం రోజు మంథనికి విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు న్యాయపరమైనవి అని తప్పకుండా పరిష్కారం చూపవలసిందని వీరి సమస్యలు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వీరి సమస్యలను పరిష్కరిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. అనంతరం బూడిద గణేష్ మాట్లాడుతూ.మధ్యాహ్న భోజన కార్మికులకు ఆరు నెలలుగా బిల్లులు పెండింగ్ బకాయిలు గా ఉన్నాయని వంట గదిలు సరిగా లేక కట్టెల పొయిల మీద వండడం వలన కార్మికుల కళ్ళు దెబ్బతిని కంటిచూపు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రకటించిన వేతనలు ఇప్పటివరకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని వీరికి కనీస వేతనాన్ని అమలు చేస్తూ. ఉద్యోగ భద్రత తోపాటు వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి వసంత, కార్మికులు జ్యోతి, శంకరమ్మ, భాగ్యలక్ష్మి,పర్వతమ్మ తో పాటు సిఐటియు నాయకులు బావు రవి, ఇరుగురాళ ప్రసాద్ లు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తా

## - డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రతి కాలనీ బస్తీలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలో ఇందిరానగర్, చిన్న అంజయ్య నగర్ లో డ్రైనేజీ,సీసీ రోడ్లను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన డ్రైనేజీ పనులు ప్రారంభించి పూర్తి చేసి వెంటనే సీసీ రోడ్డు పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులు చేపట్టే సమయంలో రోడ్డుకు సరిపడా క్యూరింగ్ చేయించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు ఫోన్ లో మాట్లాడి ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలపై కార్పొరేటర్ కి విన్నపించగా దానికి సానుకూలంగా స్పందించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పనిచేస్తున్నట్లు తెలిపారు.డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ నయీమ్, యూసుఫ్ పాషా,షౌకత్,సద్దాం,గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,అబ్దుల్ సత్తర్, ముకేశ్,ముక్సిద్,రాజన్,ఆశిష్, పంతోల్, ప్రవీణ్,చారీ,అరుణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# లంబోదరునీ సేవలో బాలింగ్ గౌతమ్ గౌడ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం ఓల్డ్ హఫిజ్ పెట్ డివిజన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో ఓల్డ్ హాఫిజ్ పెట్ కుమ్మరి బాస్తి,ప్రకాష్ నగర్ ఎల్లమ్మ బస్తీ, వద్ద ఏర్పాటుచేసిన లంబోదరులను సందర్శించి బాలిన్ గౌతమ్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,జనార్ధన్ ముదిరాజ్,పర్మేశ్,మల్లేష్ గౌడ్, రమేష్ గౌడ్,పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 11 వర్ధంతి



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని మున్సిపాలిటీ పరిధిలోని మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 11 వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన మంథని మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో సతీష్,మంథని సత్యం బాపు ఓదలు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

## -బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అజయ్ నగర్,ప్రేమ్ నగర్, సిద్దిక్ నగర్,ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనకు ఘనంగా సన్మానించారు.అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా వినాయక చవితి పండుగ పెద్ద ఎత్తున జరుపుకోవడం సంతోషకరమని,అందరికీ ఆ వినాయక ఆశీస్సులు ఉండాలని,ఒక్కరూ సుఖ సంతోషాలతో గడపాలని కోరారు.ఈ కార్యక్రమములో తెప్ప బాలరాజు ముదిరాజ్, కాకర్ల అరుణ,అంజద్ అమ్మ, దిలీప్, రాకేష్, లడ్డు,రాహుల్, సునీల్,స్థానిక నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పలు వినాయకులను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్ )మంథని నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు నియోజకవర్గ ప్రజలందరు చల్లగా ఉండాలి,సకల శుభాలు కలగాలిఅని మంథని మున్సిపల్ పోచమ్మ వాడలో వినాయక మండపాలను దర్శించుకొని పూజలు చేసినవిఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో క్షేమంగ ఉండాలి అని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భక్తులు పాల్గొన్నారు

# సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత

## -రఘు నాథ్ ఫౌండేషన్ యూత్ క్యాన్ లీడ్ చైర్మన్ సాయిరాం యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సమాజ సేవను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని పనిచేయాలని రఘు నాథ్ ఫౌండేషన్,యూత్ క్యాన్ లీడ్ చైర్మన్ సాయిరాం యాదవ్ అన్నారు. మన ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని సూచించారు. తద్వారా సమాజంలోని పేద విద్యార్థులకు,ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సాయిరాం యాదవ్ గురువారం ఉదయం సిద్ధిఖ్ నగర్ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు మరింత మందికి చేరాలన్నారు. ప్రధానంగా విద్య, ఆరోగ్యం రంగాల్లో శిక్షణ, ఉపాధి కార్యక్రమాలను అమలు చేయడం తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు భరత్ యాదవ్, రాజేష్ యాదవ్, లక్ష్మి భాయ్,గాల్ రెడ్డి, బాల్ రెడ్డి, మాజీ దేవాలయ చైర్మన్ రాంచందర్, రవి, పవన్ తదితరులు ఉన్నారు.

# సిఫెల్ కాలనీ వినాయకుడికి 108 రకాల నైవేద్యలు



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) సీఫెల్ కాలనీలో ప్రతిష్టించిన పంచముఖ వినాయక స్వామి వారికి కాలనీ వాసులు 108 రకాల భక్ష్యాలను నైవేద్యంగా సమర్పించారు.

ప్రతీ సంవత్సరం కాలనీ వాసులందరూ తమ గృహాల నుండి రకరకాల భక్ష్యాలను వినాయకుడికి నైవేద్యంగా సమర్పిస్తారు. ప్రతీ ఇంటినుండి కనీసం ఒక్క రకమైన నైవేద్యం తప్పనిసరిగా స్వామివారికి సమర్పిస్తారు.

కాలనీలో గల చిన్న, పెద్దా తేడా లేకుండా అందరు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి నైవేద్య సమర్పణ అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకి ప్రసాద వితరణ చేసారు. కాలనీ అధ్యక్షుడు సుభాష్, ఇతర కాలనీ కార్యవర్గ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# కెసిఆర్ దూరదృష్టి వల్లే తెలంగాణ అభివృద్ధి

## సంక్షేమ పథకాలు అందించడంలో ముందున్న పుట్ట మధుకర్

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



మంథని ( ప్రశ్న న్యూస్ ) రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు దూరదృష్ట గల నాయకుడని అందువల్లే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు గురువారం మంథని లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గృహలక్ష్మి లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఆలోచించే ముఖ్యమంత్రి మనకు ఉండడం ఎంతో అదృష్టం అన్నారు. అలాగే పెద్ద పల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఏ సంక్షేమ కార్యక్రమాన్ని అయినా మంథని నియోజకవర్గానికి వర్తింపజేయడంలో ముందున్నాడని ఆయన కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి ఆనాడు దూరంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ చిత్తశుద్ధితో వ్యవహరించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని ఆయన పేర్కొన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇందిరమ్మ గృహాల్లో జరిగిన అవినీతిని ప్రస్తావిస్తూ ప్రజల సొమ్మును అప్పనంగా కాంగ్రెస్ నాయకులు దోచుకున్నారని చెప్పారు. గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ తో పాటు భూపాలపల్లి జెడ్పి చైర్మన్ హర్షిని, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, జెడ్పిటిసి తగరం సుమలత, ఎంపీపీ కొండా శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో పాటు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో బీహార్ హస్తకళ మేళ





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామంలో గురువారం మూడవరోజు బీహార్ కనెక్ట్ చేనేత హస్తకళా మేళ కొనసాగించారు. ఈ సందర్భంగా సునీతా దివాకరుని,స్వాతి పెండ్కర్, ప్రణీత,సాయి లక్ష్మి, లాస్య కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శన వీక్షకులను ఎంతగానో అలరించింది. అందులో భాగంగా గణేష్ కౌతం,తరంగం, బృందావన నిలయేహ్,జావళి,దరువు, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

# నారీ శక్తి వందన బిల్లు ప్రవేశపెట్టడం అద్భుత ఘట్టం



జగిత్యాల (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఆధ్వర్యంలో చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్ బిల్ ఆమోదం పొందిన సందర్భంగా కమల నిలయంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి,శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి . ఈ సందర్భంగా బోగ శ్రావణి మాట్లాడుతూ,మొట్టమొదటిగా మహిళా బిల్లును ప్రవేశపెట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కింది.మహిళా బిల్లు ఒక చారిత్రక నిర్ణయం ఇది భారతీయ స్త్రీలకు దక్కినటు వంటి అపూర్వమైనటు వంటి గౌరవం ఇది కేవలం మోడీ వల్లే సాధ్యమైంది.ఈరోజు భారతీయ స్త్రీలు, తెలంగాణ స్త్రీలు హృదయపూర్వకంగా నరేంద్ర మోడీ కి, కేంద్ర క్యాబినెట్ మంత్రులందరికి, ఎంపీ లకు కూడా ధన్యవాదాలు,ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం అన్ని కమిటీలలో 33 శాతం మహిళా రిజర్వేషన్ ఉండేలా ప్రతి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. నరేంద్ర మోడీ కొత్త పార్లమెంట్లో మొట్టమొదటి బిల్లు గా నారీ శక్తి వందన బిల్లు ఉండాలని ప్రవేశపెట్టడం జరిగింది, కానీ ఇక్కడ కొందరు బి ఆర్ ఎస్ నాయకులు మాత్రం ఒకరోజు పోరాటంతో మేము సాధించామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది.నరేంద్ర మోడీ నాయకత్వంలో పారా మిలటరీ బలగాలలో కూడా మహిళలు రాణిస్తా ఉన్నారు.అవని నుంచి ఆకాశం దాకా అన్ని రంగాలలో మహిళలు ఉన్నారు.బి ఆర్ ఎస్ మిత్రపక్షం అయినటువంటి ఎంఐఎం ఎంపీలు ఇద్దరు మాత్రం మహిళా బిల్లుకు ఆమోదం తెలపకపోవడం చాలా విడ్డూరంగా ఉంది ఇప్పటికైనా ప్రజలు గమనించి ఎవరు ఎవరి పక్షము అని తెలుసుకోవాలి.అదేవిధంగా రాజకీయాల్లో మహిళలు రావాలంటే చట్టసభల్లో 33 % మహిళా రిజర్వేషన్లు కల్పించడం చాలా శుభాశుచికం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మహిళల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ ని పరామర్శించిన ఎమ్మెల్సీ



జగిత్యాల(ప్రశ్నా న్యూస్) జగిత్యాల మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అయిన దయ్యాల శంకర్ తీవ్ర మైన జ్వరంతో బాధపడుతుండగా తన ఇంటికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి . జీవన్ రెడ్డి వెంట టిపిసిసి ప్రచార కమిటీ మెంబర్ రఘువీర్ గౌడ్ ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో బాపూజీ పాత్ర కీలకమైంది

## కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సభలో కాంగ్రెస్ నివాళులు

## ఓడ్నాల శ్రీనివాస్, ముస్కుల సురేందర్ రెడ్డి



మంథని( ప్రశ్న న్యూస్ ) ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర కీలకమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్ ముస్కుల సురేందర్ రెడ్డి పేర్కొన్నారు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి బాపూజీ చేసిన సేవలు మరువలేనివన్నారు.

తొలి, మలిదశ తెలంగాణ పోరాటంలో ఆయన పాల్గొన్నారని గుర్తు చేశారు. తన జీవిత కాలమంతా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన గొప్ప నాయకుడు బాపూజీ అన్నారు.దేశంలో బాపూజీ అని గౌరవం దక్కిన రెండో వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. సమాజానికి ఆయన ఎంతో నేర్పారు. మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిన వ్యక్తి. తెలంగాణ త్యాగశీలుల్లో మొదటి వ్యక్తి' అని బాపూజీని కొనియాడారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన ఆశయాలని ముందుకు తీసుకెళ్తావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ %ం% మండల్ ప్రచార కమిటీ చైర్మన్ వొద్నల శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ముసుగుల సురేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిద శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, కిసాన్ సెల్ పెద్దపల్లి జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్, రెడ్డి, ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకులు పెరవేన లింగయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జమీల్ హైమద్, మైనార్టీ సెల్ మంథని మండల అధ్యక్షులు అలిమ్ ఖాన్, మంథని టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటారి రాజు, మాజీ సర్పంచులు రామ్ రాజశేఖర్, దోరగొర్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ఎస్సీ సెల్ మంథని డివిజన్ ఉపాధ్యక్షులు మంథని సమ్మయ్య, మాజీ సర్పంచులు నాగుల రాజయ్య, కుడుదుల మాధవ్,ఎరుకల మధు, కాంగ్రెస్ నాయకులు తాళ్ళపల్లి, జంజర్ల రాజన్న ముస్కుల రాజి రెడ్డి, పర్వావెన మోహన్ యాదవ్, కొయ్యల దేవేందర్ పోగుల సాగర్, పర్షవేన సంతోష్, కన్నూరి బాపు, షబ్బీర్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు సల్మాన్, ముజిబ్, మంథని లింగయ్య, పొనగంటి రమేష్, కనబోయిన ఓదెలు, ఉరగొండ గణేష్ ఎరుకల సురేష్ అర్ల జ్ఞాని, అరెల్లి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ మేల్కో లేకపోతే ఆగమే

# సియస్టీని ఆగం చేసిన సిఎం ఆర్కే

**15 రోజుల క్రితం తెలంగాణ సర్కారు పై హైకోర్టులో పిల్ వేసిన ఆర్కే.**

**పక్షం రోజుల్లో ఉన్నత న్యాయస్థానం ఆర్కే కి అనుకూలంగా తీర్పు .**

**100 కోట్ల టిపిటి బకాయిల్లో గతంలో 46 కోట్లు రాబెట్టిన ఆర్కే.**

**33 కోట్ల పైచిలుకు ధర్మాసనం తీర్పుతో రాష్ట్ర సర్కార్ సిఎస్టీ ట్రెజరీకి జమ చేయాల్సింది.**

**హరీష్ రావు ,తలసాని వైఫల్యం వల్లే కోర్ట్ మెట్లు ఎక్కాల్సిన అవసరం వచ్చింది ఆర్కే .**

**జిహెచ్ఎంసి మేయర్, ఎంఐఎం కి సవాల్ విసురుతున్న ఆర్కే జిహెచ్ఎంసి నిధులు రాష్ట్ర సర్కారు గోల్ మాల్, ప్రస్తుతం ఉద్యోగులకి గౌరవ వేతనం ఇవ్వలేని పరిస్థితి . ఇక్కడ నిధులు అక్కడ అభివృద్ధి అంటూ ఖజానా ఖాళీ చేస్తున్న సర్కార్.**

**సీఎం కేసీఆర్ ని నమ్మ వద్దు భాగ్యనగర్ ప్రజల్ని ఆగం చేయొద్దు ఆర్కే.**

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) స్వాతంత్రం వచ్చిన తర్వాత నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పై వివక్ష చూపుతూ పరిపాలన అందిస్తున్నారు.కేంద్రం నుంచి వచ్చే నిధులు సొంతంగా సమకూర్చుకుంటున్న నిధులతో సేవలందిస్తున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఈ నేపథ్యంలో గత కొన్ని ఏళ్లుగా తెలంగాణ సర్కార్ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో బోర్డు పరిధిలో ఉన్న ప్రజానీకానికి అందట్లేదని విమర్శించారు కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ మెంబర్ రామకృష్ణ అన్నింటా వివక్ష చూపుతూ ప్రజలకు సమన్యాయం చేయకుండా ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని, ముఖ్యంగా ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, సినిమా ఆటోగ్రాఫీ పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ ఇద్దరు వలన సికింద్రాబాద్ కంటోన్మెంట్ పూర్తిస్థాయిలో అభివృద్ధి లేక విఫలం అయిందన్నారు. రాష్ట్ర సర్కార్ నుంచి రావలసిన టీపీటీ బకాయిలు ఏళ్ళు గడుస్తున్నా రాకపోవడం ఇద్దరు మంత్రులు వైఫల్యం. మంత్రి లిద్దరూ పెద్దరికం తీసుకుని 100 కోట్లు బకాయిలను ప్రతి నెల 10 కోట్లు చొప్పున పది నెలలు చెల్లిస్తామంటూ విలేకరుల సమావేశంలో తెలియజేసిన విషయాన్నిరామకృష్ణ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయినా కూడా చిల్లి గవ్వ ఇవ్వని తెలంగాణ ప్రభుత్వం, చేసేది ఏమీ లేక తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో గతంలో ఉన్నత న్యాయస్థానం బోర్డు ప్రజల మౌలిక సమస్యలు దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర సర్కారుకు యుద్ధప్రాతిపదికన 46 కోట్లు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ట్రెజరీ కి జమ్ చేయాలని ధర్మాసనం తీర్పు రావడంతో నిధులు మంజూరు చేసిన సర్కార్.అదేవిధంగా మరిన్ని బకాయలను దృష్టిలో పెట్టుకుని పక్షం రోజుల క్రితం కోర్టు మెట్లు ఎక్కవల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.అలాగేమరోసారి ఉన్నత న్యాయస్థానంసంచలనమైన తీర్పుతో తెలంగాణ సర్కారుకు మొట్టకాయలు వేస్తూ 33 కోట్ల 42 లక్షల 35వేల 658 రూపాయలు కంటోన్మెంట్ కి బకాయిల చెల్లించాలంటూ తీర్పు వెలవడింది.ఇలా ఒకటి కాదు రెండు కాదు ఎన్నో విధాలుగా సికిం ద్రాబాద్ కంటోన్మెంట్ బోర్ద్రాష్ట్ర సర్కారి చేతిలో నలుగుతుంది. బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం బోర్డు ప్రజలకు శాపంగా మారింది,అన్నిట్లా వివక్షే ఆర్కే.గతంలోబోర్డు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలకు ఉచిత మంచి నీళ్లు సదుపాయం కల్పించిన సర్కారు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజలకు మాత్రం మొండి చెయ్యి చూపింది ,ఆ అంశం కూడా కోర్టు ద్వారానే న్యాయం జరిగిందని గుర్తు చేశారు.డబల్ తో ట్రబుల్స్ పేస్ చేస్తున్న బోర్డు ప్రజలు ,అన్ని నియోజకవర్గాల్లో పదివేలు పై చిలుకు అప్లికేషన్లు వస్తే,కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మాత్రం ఆన్లైన్ లో అప్లికేషన్ 500 మించి రాలేదు , సర్కార్ కి బోర్డ్ పై ఉన్న చిత్తశుద్ధి ఏంటో బట్టబయలైందని, నగరం "మణి హారం"గా మారిన విషయం అందరికి తెలిసిందే కానీ జిహెచ్ఎంసిలో "మణిని"దోచి "హారాన్ని" మిగిల్చిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఇప్పటికైనా నగర మేయర్ నిద్రలేచి రాష్ట్ర సర్కార్ నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే వసూల్ చేసుకోవాలని లేనిపక్షంలో కోర్టును ఆశ్రయిస్తే మా వలె న్యాయం జరుగుతుందని ఉచిత సలహా ఇచ్చారు ఆర్కే. అలాగే దమ్ము, ధైర్యం ఉంటే నగర మేయర్,కార్పొరేటర్లు,ఎంఐఎం కార్పొరేటర్లు కలిసి సీఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్ని నిలదీయాలని లేకపోతే ఇదే వరవడితో అవమానాలకు చిరునామాగా మారుతారని , జిహెచ్ఎంసిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు, కాంట్రాక్టర్లకి గౌరవ వేతనం, బిల్లులు చెల్లించలేని దయనీయమైన పరిస్థితుల్లో జిహెచ్ఎంసి అధికారులు ఉన్నారని ఆర్కే పేర్కొన్నారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వివరణ .. నిన్న బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సర్కార్ పై దుమ్మెత్తి పోసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బి ఎన్ శ్రీనివాస్, తెలంగాణ ప్రభుత్వం సారా అమ్మేసర్కారునడుపుతున్నట్లు, జాగాలు అమ్మి జోబులు నింపుకుంటూ రాష్ట్ర సంపాదన కొల్లగొడుతూ సంక్షేమ పథకాల పేరుతోసంపాదన దోచుకుంటూ, కేవలం ఆ కుటుంబమే లక్షల కోట్లకుఎదిగి తెలంగాణ ముద్దు ముద్దు బిడ్డలను రోడ్డుపాలు చేసిందని ఆవేదం వ్యక్తం చేసిన బి.ఎన్. శ్రీనివాస్. త్వరలోనే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గోరి కడతారని, స్థానిక నాయకులు మంత్రులకు తొత్తులుగా మారితే పరిస్థితులు ఈ విధంగానే ఉంటాయని బి.ఎన్ శ్రీనివాస్ వివరించారు.



# 10 వేల కోట్ల తో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

## అమ్మ నీకు ఇచ్చిన ఇంట్లో మీరే ఉండండి

## : మంత్రి మహేందర్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో సంతోషం చూసేందుకు సీఎం కేసీఆర్ వారి సొంతింటి కలలను నిజం చేస్తూ జిహెచ్ఎంసి పరిధిలో 10 వేల కోట్ల తో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తున్నారని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం హట్టిగూడలో 432 మంది ఇళ్లు లేని నిరుపేదలకు 2వ విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కిషన్ రెడ్డి,పెద్దంబర్ పేట మున్సిపాలిటీ చైర్పర్సన్ స్వప్న తదితరులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మ మీ ఇంట్లో మీరే ఉండండి అని లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్లలో తామే ఉండాలని, ఇతరులకు తీయరాదని అమ్మ రాదని సూచించారు. అభివృద్ధిలో భారతదేశ మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని వ్యాఖ్యానించారు.గతంలో ఎప్పుడు లేని విధంగా జిహెచ్ఎంసి పరిధిలోని నిరుపేదలకు ధనవంతుల ఇళ్ల తరహాలో రూ. 10వేల కోట్లతో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సీఎం కేసీఆర్ నిర్మించి ఇస్తున్నారన్నారు.ఇందులో భాగంగాతొలి విడతలో 11,700 అందివ్వగా 2వ విడతలో 13,200 ఇళ్లను 9 ప్రాంతాల్లో ఇప్పటి వరకు 23, 300 ఇళ్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.జిహెచ్ఎంసి పరిసరరంగారెడ్డి జిల్లా పరిధిలో23, 260 ఇళ్ల ను నిర్మించి ఇస్తున్నమని వెల్లడించారు. ఇబ్రహీంపట్నంలో 9872, మహేశ్వరం నియోజకవర్గంలో 9892, రాజేంద్రనగర్ లో 696, ఎల్బీనగర్ లో 944, చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లిలో 1512, శేర్లింగంపల్లిలో 344 ఇళ్ల ను నిర్మించి ఇస్తున్నామన్నారు.హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రోడ్లు, బ్రిడ్జీలు తదితర మౌలిక సదుపాలను లక్షల కోట్ల నిధులతో కల్పిస్తున్నారని మహేందర్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి, పేదలకు ఇళ్ల నిర్మాణం తో పాటు సంక్షేమ పథకాలుగా రైతులకు రైతుబంధు, కళ్యాణ లక్ష్మి లాంటి పథకాలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



# సరిలేరు మీకెవ్వరూ

# మంచి వాళ్లకు ఫ్రెండ్లీ పోలీస్

**-నేరస్తులకు సింహస్వప్నం**

**-గూడూరు రూరల్ ఎస్ఐ వి. బ్రహ్మానాయుడు**

(ఎన్ .లక్ష్మణ్-ప్రశ్న న్యూస్ ఏపి స్టేట్ బ్యూరో) సమాజంలో గౌరవప్రదమైన వ్యక్తులకు ఫ్రెండ్లీ పోలీస్.నేరస్తుల పాలిట సింహ స్వప్నంలా నిలుస్తున్నారు గూడూరు రూరల్ ఎస్ఐ .వి. బ్రహ్మానాయుడు. ఆయన గూడూరు పట్టణంలో విధుల్లో చేరినప్పటి నుంచి వృత్తే దైవంగా.ప్రజా సమస్యలు తీర్చడమే లక్ష్యంగా.తన మన బేదం లేకుండా చట్టాన్ని అమలు చేయడంలో ఎంతటి కష్టం వచ్చినా. ఒత్తిళ్లు వచ్చినా.తాను నమ్మిన చట్టంను కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తూ.ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎవరికీ ఏ ఆపదొచ్చినా.ఆదుకుంటూ వారికి అండగా ఉంటూ గూడూరు మండల ప్రజల చేత సభాష్ బ్రహ్మానాయుడు అనిపించుకుంటున్నారు. ఖాకీలు అంటే కఠినత్వం. తిట్టడం. లేదంటే లాఠీకి పని చెప్పడం లాంటివి చూస్తుంటాం. కానీ ఓ పోలీస్ ఆఫీసర్ నా రూటే సపరేట్ అంటూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో ఓ మంచి సదభిప్రాయం కల్పించి ఫ్రెండ్లీ వాతావరణం తీసుకురావాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాడు. అందుకే ఆయన పనిచేసిన ప్రతిచోటా వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలచేత శభాష్ పోలీస్ అనిపించుకుంటున్నారు. ఇక ఇదే కాకుండా ప్రజల్లో చైతన్యం కల్గిస్తూ నలుగురికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు. ఇంతటి పేరు ప్రఖ్యాతలను మూటగట్టుకున్న వ్యక్తే మన గూడూరు రూరల్ ఎస్ఐ వి. బ్రహ్మానాయుడు ప్రస్తుతం ఆయన గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా గా విధులు నిర్వహిస్తూఉన్నారు. యువత మేలుకో మంచి మార్గాన్ని ఎంచుకో అంటూ యువతలో మంచి స్ఫూర్తిని రగిల్చారు. దానికి తోడు అక్కడ నిత్యం యువత ప్రజల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో దానికి విశేష ఆదరణ లభించింది. ఇక ఇదే కాకుండా మహిళల్లోనూ సేవా స్ఫూర్తి ని తీసుకురావాలని భావించి మహిళలకు పలు సూచనలు సలహాలు చేస్తూ పిల్లలను మంచి మార్గాల్లో తీసుకురావాలని సూచించడంతో దానికి కూడా మంచి స్పందన వచ్చింది. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా క్రైమ్ రేట్ ను పూర్తిగా తగ్గించవచ్చని ఎస్సై బ్రహ్మానాయుడు ఆలోచనట.ఖాకీ దుస్తుల చాటునకరకుదనమే కాదు. మానవత్వమూ ఉంటుందని చాటుతూ "ఫ్రెండ్లీ పోలీస్ గా" అటు ఉన్నతాధికారుల నుంచి, ఇటు గూడూరు రూరల్ ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు. నిరంత రం విధుల్లో ఉంటూతప్పు చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరి స్తూ. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం లోనూ ముందు టామని నిరూపిస్తున్నారు. ప్రజల జీవితాలతో చెలగాట మాడుతూ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ. అక్రమార్కుల భరతం పడుతూ.వారి పాలిట సింహ స్వప్నంగా ఎస్ఐ బ్రహ్మానాయుడు మారుతున్నారు. ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించా లంటే కత్తి మీద స్వాము లాంటి పోలీసు వ్యవస్థలో సమర్థవంత మైన పోలీస్ అధికారి ఎంతో అవసరం. ఒత్తిళ్లను అధిగమించి శాంతి భద్రతలను కాపాడుతూ ముందుకు సాగుతున్నారు.గూడూరు రూరల్ పరిధిలో పరిధిలో మద్యం, పలు పేకాట శిబిరాలు, కోళ్ల పందెం స్థావరాలపై మెరుపు దాడులు చేసి పందెంకోళ్లు, నగదు,సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేస్తూ ఉన్నత అధికారులు, ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు.చట్టపరంగా కేసులు నమోదు చేసి.తన నిజాయితీని చాటుకున్నా రు. గూడూరు రూరల్ ఏరియా లో జోరుగా సాగుతున్న మద్యం, కోడి పందాలు పేకాట స్థావరాలు,విక్రయిస్తున్న జరుపుతున్న అక్రమార్కుల ఆగడాలకు కళ్లెం వేస్తున్నారు. తిరుపతి జిల్లా, గూడూరు రూరల్ ఎస్ఐ వి. బ్రహ్మానాయుడు కి గూడూర్ రూరల్ ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని మాసారా కోరుకుంటున్నారు.మంచికి మారుపేరు, వృత్తి పట్ల .నిబద్ధత నిజాయితీ, ప్రజలతో మమేకం కేసుల విషయంలో సత్వరమే పరిష్కారం చేస్తూ. ప్రజలు ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్న గూడూరు రూరల్ ఎస్సై బ్రహ్మానాయుడు. పలువురు అధికారులు సిబ్బంది ఆయనకు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఇన్స్పెక్టర్ స్టైలే సెపరేటు.ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి నిజమైన అర్థం ఇతనే గ్రామీణ ప్రాంతాలలో పోలీస్ అధికారులు అంటే సామాన్య ప్రజలకు చాలా భయం ఉంటుంది. వారితో మాట్లాడాలి అంటేనే వణుకుతూ అమాయకంగా మాట్లాడుతుంటారు. చాలా మంది పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలన్నా పోలీసులకు భయపడుతున్న పరిస్థితి కొన్ని ప్రాంతాలలో నేటికీ మనకు కనిపిస్తుంది. తిరుపతి జిల్లా గూడూరు రూరల్ ప్రాంతంలో పోలీసులు విధానం అత్యంత కీలకపాత్ర పోషిస్తుంది. ఎందుకంటే ఎప్పుడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉంటుంది. ప్రజలకు అనేక రకమైన ఇబ్బందులు కూడా ఎదురవుతూ ఉంటాయి. ఈ సమస్యలపై పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయాలంటేనే భయపడుతుంటారు. కానీ ఇలాంటి మాటలు ఈ అధికారికి వర్తించవు. పోలీస్ ఇన్స్పెక్టర్ అనే పదానికి కొత్త అర్థం తెలిపేలా సామాన్య ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇలాగే ఉంటుంది కావచ్చనే భావనను కల్పిస్తున్నారు గూడూరు రూరల్ ఎస్ఐ వి. ఎస్సై బ్రహ్మానాయుడు సహజంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ లేని డ్రైవింగ్ చేస్తే ఫైన్ వేస్తూ ఉంటారు. కానీ ప్రభుత్వ ఉద్దేశం మాత్రం ప్రజల నుంచి ఫైన్ రూపంలో డబ్బులు వసూలు చేయడం కాదు హెల్మెట్ లేకపోతే ఏదైనా అనుకోని సంఘటన జరిగితే కుటుంబం బాధపడాల్సి ఉంటుంది. అందుకే అవగాహన కోసమే జరిమానాలను విధిస్తూ ఉంటారు. ఉద్దేశం జరిమానాలు విధించడం కాదు ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రజలలో



చైతన్యం రావాలి. ఈ నేపథ్యంలోనే ఎస్ఐ బ్రహ్మానాయుడు రహదారిపై తిష్ట వేసి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై వినూత్న పద్ధతిలో పూర్తిగా అవగాహన కల్పిస్తున్నారు. హెల్మెట్ వాహనదారుడుకి అత్యంత కీలకంగా ఉంటుంది. రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేకపోవడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వారి కుటుంబం దీన పరిస్థితికి జారుకుంటుంది. అయినప్పటికీ చాలామంది వాహనదారులు హెల్మెట్ ధరించాలంటే ఎందుకో నిర్లక్ష్యంగా వహిస్తుంటారు. అందుకే ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా వాహనదారులు హెల్మెట్ ధరిస్తూ వారి కుటుంబానికి రక్షణగా అండగా ఉండటంలో హెల్మెట్ కీలకపాత్ర పోషిస్తుందని ఎస్ఐ బ్రహ్మానాయుడు చెప్పున్నారు. ప్రయాణికులను ఆపి హెల్మెట్ పై అవగాహనా కల్పిస్తున్నారు. కానీ ఎలాంటి జరిమానాలు వేయరు. దగ్గరుండి ఆయనే హెల్మెట్ కొనేలా చేస్తారు. ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజలతో కలిసి పోతూ ఉండే అధికారిని చూసి స్థానికులు ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇలాగే ఉంటుందని మాట్లాడుకుంటున్నారు.

## కొత్త వ్యక్తులను నమ్మి మోసపోవద్దు

**- గూడూరు వన్ టౌన్ సిఐ సీఐ హజరత్ బాబు**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి కొత్త అవతారమెత్తి హై క్యాటగిరిలో ఉద్యోగం చేస్తున్నానని నమ్మబలికి లక్షలకు వసూలుకు పాల్పడుతున్న మాయగాళ్లను నమ్మి మోసపోవద్దని ప్రజలకు గూడూరు వన్ టౌన్ సర్కిల్ సిఐ జి హజరత్ బాబు పేర్కొన్నారు. గురువారం గూడూరు పట్టణంలో వన్ టౌన్ సిఐ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణాల్లో కొందరు అజ్ఞాత వ్యక్తులు పోలీస్, డాక్టర్లు, లేబర్ ఆఫీసర్లు, వివిధ ఉద్యోగాల పేరుతో ప్రజలను బురిడీ కొట్టించి అనేక మోసాలకు పాల్పడుతున్నారని ప్రజలు అలాంటి వారిపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించి బెడద నుంచి రక్షించుకోవాలని సూచించారు. రోడ్లపై పోలీసుల మారువేశాల్లో వాహనాలను ఆపి కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘ ఉంచి అజ్ఞాత వ్యక్తులను పట్టుకునేందుకు పోలీస్ పలు జాగ్రత్తలు తీసుకోనిందని ఆయన తెలియజేశారు. అలాంటి వ్యక్తులను పట్టుకోవాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రజలు పోలీసులు సమన్వయంతో ఉన్నప్పుడే ఇలాంటి ఆకృత్యాలను అరికట్ట వచ్చని తెలిపారు. గతంలో మారు వేషాల్లో వచ్చి పల్లెల్లో,పట్టణాల్లో , అజ్ఞాత వ్యక్తులు సంచరిస్తూ ఎన్నో దోపిడీలకు పాల్పడి ప్రజలను బురిడీ కొట్టించినసందర్భాలు ఉన్నాయని ముఖ్యంగా గొలుసు దొంగలు, ఇతర వాహనాల దొంగలు, రైల్వే డిఎస్పి మారువేషంలో ప్రజలనుబెదిరించి మారువేషంలో వచ్చి లక్షల వసూళ్లకు పాల్పడి పోలీసులకు చిక్కిన సందర్భాలు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు ఇలాంటి సంఘటనలు జరిగితే 100 డయల్ యువర్ పోలీస్ నంబర్కు సమాచారం అందిస్తే అలాంటి వారిని వారి భరతం పడతామని ఆయన హెచ్చరించారు.

## జయభారత్ నగర్ లో గణేష్ నవరాత్రులు



భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) వినాయక నవరాత్రులలో భాగంగా దాతునగర్ పరిధిలోని జయభారత్ నగర్ కాలనీలో గణేష్ నవరాత్రుల కార్యక్రమాలలో భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో పాల్గోంటున్నారని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు యు. వెంకటయ్య తెలిపారు. ప్రతిరోజ రెండు సార్లు జరిగే పూజా కార్యక్రమాలలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గోంటున్నారని, ఉదయం పూజలతో పోల్చితే సాయంత్రం పూజలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని వెంకటయ్య తెలిపారు. ఆసక్తిగల భక్తులు ప్రతిరోజు సాయంత్రం పూజలలో పాల్గోంటున్నారని పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాధాలను అందచేస్తున్నామని, భక్తుల సౌకర్యార్థం రాత్రి 11 గంటల వరకు మండపాన్ని తెరచి ఉంచి భక్తులను అనుమతిస్తున్నట్లు తెలిపారు. అలాగే మండపంలో సంసృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు



# రైతు రుణమాఫీ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు

**నిర్దిష్ట సమయంలో లక్ష్యాలను పూర్తి చేయాలి**

**కలెక్టర్ యాస్మిన్ భాష**

జగిత్యాల(ప్రశ్న న్యూస్) రైతుల రుణమాఫీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి లబ్ధి జరిగేలా చూడాలని సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష అన్నారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల సమావేశంలో వ్యవసాయ రుణాలు, క్రాఫ్ లోన్లు, రైతు రుణమాఫీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ బ్యాంకర్లతో, జిల్లాస్థాయి సమీక్ష సమితి సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు 20 వేల రూపాయల రుణపరిమితి ఉన్న రైతులకు లక్ష రూపాయల పంట రుణమాఫీ చేశారని తెలిపారు. రుణమాఫీ జరిగిన రైతులకు రుణాల మంజూరు పై ఎస్ ఎల్ బి సి లో బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, సెప్టెంబర్ చివరి వరకు రుణ మాఫీ జరిగిన ప్రతి రైతుకు నూతన రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రుణమాఫీ ప్రత్యేక సంబంధించి సాంకేతిక సమస్యల కారణంగా లబ్ధి పొందిన రైతులలో ఇతర బ్యాంక్ ఖాతా వివరాలు లభించని జాబితా పంపామని, వ్యవసాయ విస్తరణ అధికారులచే ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి సదురు రైతులకు కూడా రుణమాఫీ అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనవసరమైన కారణాలు తెలిపి రైతుల ఖాతాలో ఉన్న నగదును హోల్డ్ లో ఉంచకూడదని బ్యాంకర్లకు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట్ రెడ్డి, జిల్లా



వ్యవసాయ అధికారి సురేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి

**ఆర్డీఓ ను వేడుకున్న బాధితులు**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) మాపై దౌర్జన్యం చేసి దాడి చేసేందుకు ప్రయత్నం చేస్తున్న ఎంబేటి కోటయ్య, ఎంబేటి కార్తీక్,మోహన్,మనోజ్ ల నుండి మాకు రక్షణ కల్పించాలని వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఎంబేటి వెంకటయ్య గురువారం ఆర్డీఓ కిరణ్ కుమార్ ను వేడుకుని వినతి పత్రాన్ని అందించారు.బాలిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన వెంకటయ్య ఆ వినతి పత్రంలో తాను సంపాదించిన భూమిలో ఇల్లు కట్టుకొని అదే భూమిలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫారం మీటర్ తో సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. కరోనాతో నా కుమారుడు చనిపోయిన బాధతో మానసికంగా కృంగి పోయామన్నారు.తాము సాగుచేసుకుంటున్న భూమిని నా తమ్ముడు, తమ్ముడు కుమారులు సాగు పొలం లోకి వచ్చే పంటకాల్వను, బోరు పాయింట్ ను పూడ్చి వేసి మానసికంగా,ఆర్థికంగా ఇబ్బందులు గురిచేస్తున్నారాన్నారు. ఆ విషయంపై వాకాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళగా మమ్మల్ని రాత్రి 9:00 ఉంచుకొని ఆ సమయంలో వారిని కూడా పిలిపించి మందలించి పంపించారన్నారు. అయితే మాకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆర్టీవోకు తెలియజేశారు. ఇదే విషయమై తాసిల్దార్ కు కూడా ఫిర్యాదు చేశామని మా దగ్గర ఉన్న రికార్డులను పరిశీలించి భూమి మొత్తం మీదనని వారికి ఎలాంటి ఆ ఆస్తిపై సంబంధం లేదని తెలిపారు. అయినప్పటికీ మా తమ్ముడు, తమ్ముడు పిల్లలు మాపై దౌర్జన్యంతో సాగు చేసుకుంటున్న భూమిలోకి రానీయకుండా అడ్డుకుంటున్నారని వారి నుండి మాకు రక్షణ కల్పించి, రెవెన్యూ అధికారుల ద్వారా మా భూమి లోకి వారిని రానీయకుండా చేయాలని కోరారు. స్పందించిన ఆర్టీవో తగు న్యాయం జరిగేలా చర్య లు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# మంగళగౌరి శ్రీమహాలక్ష్మీ వ్రతంతో సకల సౌభాగ్యాలు

సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) భాద్రపద మాసంలో వినాయక చవితి అనంతరం వచ్చే ఐదవరోజు శ్రీ మహలక్ష్మీదేవిని ప్రతిష్టించి ఉపవాసం ఉండి భక్తిశ్రద్దలతో పూజిస్తే ఆర్థిక పరమైన ఒడిదుడుకుల నుండి ఉపశమనం పొందడమే కాక మహిళలు సకల సౌభాగ్యంలతో సుఖసంతోషాలతో ఉంటారని యమునా బాయి తెలిపారు.సుల్తాన్ బజార్ బడీచౌడీ ప్రాంతంలోని కృపారాంబాగ్ వీధిలోని తన స్వగృహంలో నిర్వహించిన మంగళగౌరీ శ్రీమహలక్ష్మీ వ్రత విశేషాన్ని వివరిస్తు ప్రత్యేకంగా కళషారాధనతో శ్రీమహలక్ష్మీదేవికి పూజాధికాలు నిర్వహించి మరుసటి రోజు రకరకాల పిండి వంటలతో పాటు అందుబాటులో ఉన్న రకరకాల కూరగాయలతో కలకూర వంటి పదార్థాలను తయారుచేసి నైవేధ్యంగా సమర్పించి ఐదుగురు ముత్తైదువులకు పసుపు కుంకుమలను ఇచ్చి భోజనాలను చేయిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో



సాంప్రదాయబద్దంగా శ్రావణ మాసంలో నిర్వహించే వరలక్ష్మీ వ్రతం మాదిరిగానే మహారాష్ట్రలో భాద్రపద మాసంలో మంగళగౌరి శ్రీమహలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారని తెలిపారు.ఈ



మంగళ గౌరీ శ్రీమహలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడంతో జీవన ప్రయాణంలో ఎదురయ్యే సమస్యలు దూరమై సుఖ సంతోషాలు, సకల సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని యమునా బాయి తెలిపారు.

## ఆశీష్ ఆర్చిడ్ లో గణేష్ నవరాత్రులు



నారాయణగూడ (ప్రశ్న న్యూస్) వినాయక నవరాత్రులలో భాగంగా నారాయణగూడ లోని ఆశిష్ ఆర్చిడ్ లో గణేష్ నవరాత్రుల కార్యక్రమాలలో భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో పాల్గోంటున్నారు. ప్రతిరోజ రెండు సార్లు జరిగే పూజా కార్యక్రమాలలో అపార్ట్ మెంట్ లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గోంటు భక్తి శ్రద్దలతో పూజాధికాలను నిర్వహిస్తున్నారు.ఆసక్తిగల భక్తులు ప్రతిరోజు సాయంత్రం పూజలలో పాల్గోంటుండగా పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాధాలను అందచేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమాకాంత్,సంఘీ, శ్రావన్, ధారక్, అభయ్, కాబ్రా, ధర్మేందర్, జైన్, సంజయ్ కలకర్ణి, బంటీ (రవిధారక్) బద్రీ విశాల్ మంత్రి, శాంత్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## యువతేజ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



కాప్రా (ప్రశ్న న్యూస్)కాప్రా జిహెచ్ఎంసి పరిధిలోని చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ లో యువ తేజ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ సంకూ రి చైతన్య గౌడ్, పొట్ల చెరువు సుకేశిని, బి.ఎస్ బార్ యజమాని కిషోర్ సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా షాపుల యజమానులు, సర్వీస్ సెంటర్ యజమానుల, పూర్తి సహాయసహకారంతో సమన్వయంతో చక్కగా నిర్వహించడం జరిగింది వారందరికీ యువతేజ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్ల వెంకటేష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర ఆలయం చైర్మన్ సంకూరి శ్రీనివాస్ గౌడ్, లింగాల గోవర్ధన్ గౌడ్, మోలుగు బసంత్ రెడ్డి, తాళ్ల ఆనంద్ గౌడ్, తాళ్ల గిరిధర్ గౌడ్, బింగి బిక్షపతి గౌడ్, కృష్ణ కుమార్, తాళ్ల వృషికేష్ గౌడ్, పనగట్ల చక్రపాణి గౌడ్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్, కాసుల శ్రీకాంత్ గౌడ్, చిత్తుల కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ హారతి పాటల పోటాల్లో బహుమతుల ప్రధానం



సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) వినాయక నవరాత్రుల్లో భాగంగా నాల్గవ రోజు పూజాధికారులను ఆత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సుల్తాన్ బజార్ కృపారాంబాగ్ లో వీనస్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో నిర్వహించిన గణపతి హరతి పాటల పోటీలలో గెలుపొందిన చిన్నారులకు అసోసియేషన్ సలహదారు శర్మాజీ చేతుల మీదుగా బహుమతులను అందచేయడం జరిగిందని, బహుమతులను అందుకున్న వారిలో సాత్విక, తన్మయి, అక్షయ ఉన్నట్లు శాంత్ కుమార్ తెలిపారు.

# అన్నా దమ్ముల మధ్య ఆస్తి రచ్చ

**నెల్లూరు :** నెల్లూరు జిల్లా రాజకీయాల్లో మేకపాటి కుటుంబానిది ప్రత్యేక స్థానం. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న మేకపాటి సోదరులు అన్యోన్యతకు మారు పేరు. అలాంటిది ఇప్పుడు ఆ సోదరుల మధ్య ఆస్తుల రచ్చ మొదలైంది. మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నదమ్ములన్న సంగతి తెలిసిందే. ఒకరు ఢిల్లీ, ఇంకొకరు రాష్ట్ర అసెంబ్లీలో సుదీర్ఘంగా రాజకీయాల్లో కొనసాగుతూ వస్తున్నారు. అయితే ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారన్న కారణంగా పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆ తర్వాత మేకపాటి మరో సోదరుడు రాజగోపాల్ రెడ్డిని ఇంచార్జిగా నియమించింది అధిష్టానం.ప్రస్తుతం మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి రెండో భార్యతో ఉంటున్నారు. అయితే ఉన్నట్టుండి మీడియా ముందుకు వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి భార్య శాంతమ్మ.. రాజమోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఆస్తిలో తన వాటా ఇవ్వలేదంటూ బాంబ్ పేల్చారు.. ఎమ్మెల్యే మేకపాటి, భార్య శాంతమ్మ మీడియా ముందు కంటతడి పెట్టారు.. కుటుంబ వ్యాపారంగా ఉన్న ఐఓఅ కంపెనీలో అందరం కష్టపడ్డామని ఎందుకు తమకు ఆస్తి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తనకు ఓ కుమార్తె ఉందని తన భవిష్యత్ కోసం ఆస్తి ఇవ్వాలని మీడియా ముందు ఏడుస్తూ చెప్పుకొచ్చారు. అయితే ఎమ్మెల్యే దంపతుల వ్యాఖ్యలను మేకపాటి కుటుంబం తీవ్రంగా ఖండించింది. అసలు ఆస్తుల పంపకాలు జరగలేదనేది నిజం కాదన్నారు. పదేళ్ల క్రితమే అందరికి సమానంగా ఆస్తులు పంచామని అంటున్నారు.అయితే ఇటీవల శాంతమ్మ ను రెండో భార్యగా ప్రకటించిన తర్వాత చంద్రశేఖర్ రెడ్డికి సోదరుల మధ్య గ్యాప్ పెరిగిందని సమాచారం. పార్టీ నుంచి సస్పెండ్ జరిగాక గ్యాప్ బాగా పెరిగింది. ఇన్ని సంవత్సరాలగా లేని ఆస్తుల పంపకాల ఇష్యూ ఇప్పుడెందుకు వచ్చిందని ఇదంతా టిడిపి వెనకుండి నడుపుతున్న డ్రామా అంటున్నారు కొందరు.. అయితే ఎమ్మెల్యే మేకపాటి శాంతమ్మ మాత్రం అంత తేలిగ్గా వదిలేది లేదని.. కోర్టును ఆశ్రయించాయిన సరే తమ ఆస్తిని దక్కించుకుంటామని అంటున్నారు. తాను మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డిని వివాహం చేసుకుని ఇప్పటికి ముప్పై సంవత్సరాలు పూర్తి అయ్యిందని, అయితే అప్పటి నుంచి మేకపాటి రాజమోహన్ రెడ్డి నుంచి తనకు బెదిరింపులు వచ్చాయని గడిచిన ముప్పై ఏళ్లుగా తాను నాలుగు గోడల మధ్య నలిగి పోయానని అన్నారు. ఉమ్మడి ఆస్తిగా ఉన్న ఆస్తుల్లో తమకు ఎందుకు వాటా ఇవ్వరని ప్రశ్నించారు. తనకు తన బిడ్డకు మేకపాటి రాజ మోహన్ రెడ్డి తగిన న్యాయం చేయక పోతే ఎంతటి పోరాటం చేసేందుకు సైతం తాను సిద్ధం అంటూ ప్రకటించడంతో మేకపాటి కుటుంబం మరోసారి వార్తల్లో నిలిచింది. దీంతో మేకపాటి కుటుంభంలో బయటపడ్డ ఆస్తుల పంపకాల ఇష్యు ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

**- తిరుమల శ్రీవారికి శ్రీవిల్లిపుత్తూరుమాలలు**

**తిరుమల :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు గురువారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దగల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుంచి టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, తమిళనాడు దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ సెల్లదొరై, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ ఈవో ముత్తురాజ, ట్రస్టుబోర్డు సభ్యుడు మనోహరన్ కలిసి ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఈవో ఎవి.ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలను తిరుమల శ్రీవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వీటిని గరుడసేవలో స్వామివారికి అలంకరిస్తామని తెలిపారు.భూదేవి అవతారం గోదాదేవి శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్‌స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్పకైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ స్థానాచార్యులు రంగరాజన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# అలరిస్తున్న వినాయక విగ్రహాలు

**విశాఖపట్నం** వినాయక చవితి పండుగ అంటేనే అందరిలో ఉత్సాహం. భారీ విగ్రహాలు.. వీధి వీధినా మండపాలు.. ఆకర్షణీయమైన సెట్టింగులు.. ఉదయం నుంచి విశేష పూజలు, భక్తుల దర్శనాలతో అర్ధరాత్రి వరకు సందడే సందడి. విఘ్నాలు తొలగించే వినాయకుడు విభిన్న ఆకృతుల్లో కొలువు దీరి పూజలందుకుంటాన్నాడు.విశాఖలోనూ వాడవాడలా బొజ్జగణమయ్యలు పలు ఆకారాల్లో కొలువు దీరి భక్తులను ఆకర్షిస్తున్నాడు.ప్రపంచానికి శక్తి సామర్థ్యాలు వారి మేదస్సుతో గ్రాండ్ సక్సెస్ చేసిన చంద్రయాన్ 3 ఆకృతి వినాయక చవితి ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తోంది.మారు తున్న కాలానికి అనుగుణంగా, మారిన ప్రజల అభిరుచులకు దగ్గరగా మండపాలను తీర్చిదిద్దా రు.అందరి కంటే భిన్నంగా ఆలోచించి.. తామే వినూత్న రీతిలో విగ్రహాలు ఏర్పాటు చేయాలని భావించి వెరైటీ వెరైటీ ఆలోచనలనతో విగ్రహాలను ఏర్పాటు చేసి ట్రెండ్కి తగ్గట్టు కూడా వినాయ కుడ్ని నెలకొలిపి నిర్వాహకులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు.

# పేపర్‌తో వినాయక విగ్రహం



**సిద్దిపేట** వినాయక చవితి ఉత్సవాలకు యావత్తు దేశం సిద్ధమవుతోన్న వేల పండగలు, సంప్రదాయాలు అని ప్రకృతినీ పరిరక్షించకుండా పలు రకాల కెమికల్స్ వాడి వినాయక విగ్రహలను తయరు చేస్తున్నారు. దానికి భిన్నంగా ఇంకొంతమంది ఐతే కెమికల్స్ వాడకుండా మట్టి వినాయుడినీ తయారు చేస్తున్నారుసిద్దిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలో అయ్యాగల్ల దయాకర్ అనే బీఫార్మసీ యువకుడు వినూత్నంగా జొరసంచి తో వినాయకుడిని తయరుచేశాడు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలో తాను గత 3 సంవత్సరాల నుండి పర్యావరణ హిత గణపతులను తయరు చేసున్నడు. మొదట మట్టి వినాయకుడిని తయరు చేసిన రెడవ సారి మాత్రం పేపర్ తో వినాయకుడిని తయారు చేశాడు.ఈ సారి కొంచం ప్రత్యేకంగా ఉండాలని జొరసంచి తొ 5అడుగుల వినాయకుడిని తయారు చేశాడు. వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దాం అంటున్నాడు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. కెమికల్ వాడని వినాయకులను పెట్టాలని యువతలో కూడా మార్పు రావాలని దయాకర్ అంటున్నారు.

# కొనసాగుతున్న టీడీపీ దీక్షలు

**పాలకొల్లు** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు చంద్రబాబును స్కిల్ డెవలప్మెంట్ కేసులో ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయడం దారుణమని ఇది ప్రజలు గమనిస్తున్నారని పాలకొల్లు నియోజకవర్గం టిడిపి యూత్ నాయకులు తెలిపారు. పాలకొల్లు ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబు ఆక్రమ అరెస్టును నిరసిస్తూ యూత్ నాయకులు చేపట్టిన ఏడవ రోజు రిలే నిరాహారదీక్ష శిబిరంలో పలువురు నాయకులు మాట్లాడారు. అభివృద్ధికి, ప్రజా సంక్షేమ నాయకులుగా పేరుగాంచిన చంద్రబాబును అక్రమ అరెస్టు సూర్యునికి కాగితం అడ్డుపెట్టినట్లేనని ప్రభుత్వం గుర్తించుకోవాలన్నారు.

# మహిళా బిల్లులో బీసీ మహిళలకు రిజర్వేషన్లు ఏవీ.?

**కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించిన మణిమంజరి సాగర్**

**బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలన్న**

**మహిళా సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్**

**బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవితకు ప్రత్యేక ధన్యవాదాలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ తార్నాకలోని కార్యాలయంలో మహిళలు సమావేశమయ్యారు. అనంతరం కేంద్రం ప్రవేశపెట్టిన మహిళల రిజర్వేషన్ బిల్లు-2023ని ఆహ్వానించారు. ఈ మేరకు కేంద్రానికి ధన్యవాదాలు చెప్పారు. కానీ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా రిజర్వేషన్ ఎందుకు పొందుపర్చలేదని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీలో ఉన్న బీసీ మహిళా నేతలు కేంద్రాన్ని, రాష్ట్ర పార్టీ నాయకత్వానికి బీసీ మహిళల రిజర్వేషన్ల అంశాన్ని ఎందుకు గుర్తు చేయట్లేదని నిలదీశారు. మరోవైపు ఈ బిల్లును హడావిడిగా ఎన్నికల ముందే ఆమోదింపజేయడం సంతోషకరమే అయినా, వెంటనే అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కేవలం మహిళల ఓట్ల కోసమే ఆకస్మికంగా ఈ బిల్లును తెరపైకి తీసుకొచ్చారన్నారు. 2029 వరకు ఆగడం అంటే 5 ఏళ్లు మహిళలు రాజకీయ సాధికారతకు దూరంగా ఉండటమేనన్నారు. ఈ నేపథ్యంలోనే 2024 ఎన్నికల నాటికి బీసీ మహిళలకూ రిజర్వేషన్ సబ్ కోటా అందించాలని డిమాండ్ చేశారు.

**కల్వకుంట్ల కవితకు స్పెషల్ థ్యాంక్స్ :**

తెలంగాణ బీసీ మహిళా సంక్షేమ సంఘం తరఫున ఎమ్మెల్సీ కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఫౌండర్ ప్రెసిడెంట్ మణిమంజరి సాగర్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న మహిళా బిల్లును ఢిల్లీలోని జంతర్ మంతర్ సాక్షిగా ధర్నా చేసి కేంద్రంలో కదలికలు తెచ్చారని కొనియాడారు. అంతేకాకుండా ప్రత్యేకంగా బీసీ మహిళలకు రిజర్వేషన్ అందించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నారని ప్రశంసించారు. బీసీ మహిళలకు రిజర్వేషన్ కోసం కవితతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధమని మణిమంజరి చెప్పారు. ఈ మేరకు బీసీ మహిళలతో మరో గర్జన నిర్వహించి వెనుకబడిన తరగతుల వారికి(బీసీ మహిళలకి) ప్రత్యేక రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం నేతలు సమతా, స్వర్ణ, దేవిక, రేణుక, సరోజ, రేవతి, గగనకుమారి, సరోజిని, గౌతమి, సరళ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్ ర్యాంకర్ అఖిలేశ్వరికి మేయర్ ఆర్థిక చేయూత

**- అభినందించిన ఆంధ్రప్రదేశ్ యానాదుల సంఘం**



**నెల్లూరు** ఎంసెట్ ర్యాంకర్ అఖిలేశ్వరికి నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సభ్యులు మేయర్ స్రవంతి జయవర్ధన్ కి అభినందనలు తెలియజేశారు.ఇటీవల ఎంసెట్ ఎగ్జామినేషన్లో ర్యాంక్ సాధించిన తన కుమార్తె ఏలూరు అఖిలేశ్వరి రిమ్స్ మెడికల్ కాలేజీ ఒంగోలు నందు ఫస్ట్ ఇయర్ ఎంబిబిఎస్ నందు చేరడం జరిగినదని తెలియజేసియున్నారు. ఈ విషయమై మేయర్ స్రవంతి జయవర్ధన్ దృష్టికి ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సుల సంఘం తీసుకెళ్లింది .ఆంధ్రప్రదేశ్ యానాదుల సంఘం తెలిపిన వివరాలు మేరకు నిరుపేద కుటుంబం అయినందున అఖిలేశ్వరికి కనీసం అవసరమైన పుస్తకాలు కూడా కొనుగోలు చేసే స్తోమత లేనందున నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి విజయవర్ధన్ 15 వేల రూపాయలను తమ వంతు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు . అంతేకాకుండా భవిష్యత్తులో ఇంకేమన్నా అవసరాలు ఉంటే తమ దృష్టికి తెస్తే తమ వంతు సహాయం తప్పక చేస్తామని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మేయర్ స్రవంతిజ వర్ధలకు ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి ఎల్ శేఖర్ నెల్లూరు జిల్లా విజిలెన్స్ అండ్ మౌనిటరింగ్ కమిటీ మెంబర్ చౌటూరు శీనయ్య మేకల సులోచన హోమం రైట్స్ చిట్టేటి శ్రీనివాసులువెన్నెలకంటి రాఘవయ్య ఆశయ సాధన కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమరగిరి మహేంద్ర ఈశ్వర్ మరియు అఖిలేశ్వరి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గడువు తేదిలోగా సీఎంఆర్ చెల్లింపులు పూర్తి చేయాలి




**జగిత్యాల :** గడువు తేదిలోగా సీఎంఆర్ చెల్లింపులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు..గురువారం సమీకృత జిల్లా అధికారుల సముదాయాల భవనంలోని సమావేశం మందిరంలో వానకాలము 2021-22, యాసంగి 2021-22 మరియు వానాకాలము 2022-23 కి సంబందించిన సీఎంఆర్ చెల్లింపులలో పురోగతి తక్కువ ఉన్న రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2022-23 సీఎంఆర్ చెల్లింపులలో పురోగతి తక్కువగా ఉన్నందున ప్రభుత్వం నిర్దేశించిన 30.09.2023 గడువు తేదిలోగా సీఎంఆర్ చెల్లింపులు పూర్తి చేయాలని, వానాకాలం 2021-22, యాసంగి 2021-22 సీజన్ లకు సంబంధించిన బకాయిలు త్వరితగతిన చెల్లించాలని అదేశించారు..తదుపరి దీనికి సంబంధించి పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బందికి రోజువారీ లక్ష్యం ప్రకారము వారి పరిధిలోని మిల్లుల నుండి సీఎంఆర్ డెలివరీలు చేయించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలానే ఎఫ్సిఐ అధికారులు సీఎంఆర్ గోడౌన్ లలో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చేయాలని మరియు ఎస్ డబ్ల్యూసి వారు గోడౌన్ నకు వచ్చు స్టాక్స్ దిగుమతి చేసుకొనుటకు సరిపడు హమలిలను సమకూర్చుకోవాలని అదేశించారు..ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి అండ్ జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ ఇంచార్జ్ సి. వెంకటేశ్వర్ రావు, నాయబ్ తహశీల్దార్లు, పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన సత్రం



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని బ్రదర్స్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన సత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.గత ఐదు సంవత్సరాల నుండి ఇలాగే యజ్ఞం,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రణీత్, దువ్వ రాజు, విజయ్, సృజన్, హనుమాన్లు, చింటూ, అజయ్, దాసరి శ్రీపద్, నందు, షాఫు, నితిన్,కృష్ణ, శ్రీరామ్, శశిధర్, కన్నా,మణిదీప్, మణికంఠ దీక్షిత్, వరుణ్, నీరజ్, మధు, వరుణ్ ఆదిత్య, హర్ష, ప్రణయ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మరో పక్షం రోజుల్లో క్రికెట్ సందడి

**- భారత్‌లో ప్రపంచ కప్ వేడి - పటిష్టగా భారత క్రికెట్ జట్టు**

ముంబై,సెప్టెంబర్21(ఆర్ఎన్ఎ): మరో పక్షం రోజుల్లో క్రికెట్ సందడి మొదలు కానుంది. భారత్‌లో ప్రపంచ కప్ వేడి అందుకుంటోంది. అన్ని దేశాలూ ఇప్పటికే తమ తమ జట్లను ప్రకటించేశాయి. మరో వారం రోజుల్లో 15 మందితో కూడిన టీమ్ లనూ వెల్లడించనున్నాయి. ఆ తర్వాత వీరిలో ఎవరైనా గాయపడితే తప్ప మార్పులకు అవకాశం ఉండదు. మరోవైపు ఈసారి కప్ నకు ఉన్న ప్రత్యేకత ఏమంటే.. కేవలం భారత్ మాత్రమే ఆతిథ్యం ఇవ్వనుండడం. వాస్తవానికి 1987, 1996, 2011లోనూ మన దేశంలో ప్రపంచ కప్ జరిగింది. కానీ, అప్పుడు పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ లను భాగస్వాములను చేసుకుంది. ఈసారి ఒంటరిగా నిర్వహిస్తోంది. 1975లో ప్రపంచ కప్ మొదలుకాగా.. 2011 వరకు ఆతిథ్య దేశం కప్ గెలవలేదు. 1979, 83లో ఇంగ్లండ్ లో జరిగిన కప్ లను వెస్టిండీస్ (2), భారత్ (1) గెలుచుకున్నాయి. 1987లో భారత్-పాక్ సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వగా ఆస్ట్రేలియా విజేతగా ఆవిర్భవించింది. 1992లో ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ లో జరిగిన కప్ లో పాకిస్థాన్ తొలిసారి చాంపియన్ అయింది. 1996లో భారత్-పాక్ తో పాటు శ్రీలంక కూడా ఆతిథ్యం ఇచ్చినా అది మూడు మ్యాచ్ లకే పరిమితం. ఈ కప్ ను లంకనే గెలిచింది. కానీ, ఆతిథ్య జట్టు హోదా ఇవ్వలేని పరిస్థితి. 1999లో ఇంగ్లండ్ కు, 2003లో దక్షిణాఫ్రికాకు, 2007లో వెస్టిండీస్ కు ఆతిథ్యం దక్కినా కప్ మాత్రం అందలేదు. అయితే, ఈ ఆనవాయితీకి 2011లో బ్రేక్ పడింది. నాటి కప్ ను భారత్ ఎగురేసుకుపోయింది. ధోనీ సారథ్యంలో కప్ గెలిచాం. ఇప్పుడు రనోహిత్ శర్మ కూడా మంచి ఊపులో ఉన్నాడు. అప్పటినుంచి అదే సంప్రదాయం 2015 ప్రపంచ కప్ ను ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ సంయుక్తంగా నిర్వహించగా ఆసీస్ గెలిచింది. 2019లో ఇంగ్లండ్-వేల్స్ బోర్డులు ఆతిథ్యం ఇవ్వగా ఇంగ్లండ్ తొలిసారి ప్రపంచ కప్ కొట్టింది. ఇప్పుడు భారత్ వంతు వచ్చింది. అందులోనూ ఒంటిచేత్తో నిర్వహణ బాధ్యతలు నిర్వహించనుండడం, గతంలో కంటే జట్టు మెరుగ్గా ఉండడంతో రోహిత్ సేన ప్రపంచ కప్ తెస్తుందనే అంచనాలు నెలకొన్నాయి. మనం బలంగానే.. మిగతా జట్లూ టీమిండియా ప్రపంచ కప్ జట్టు బలంగానే ఉంది. అన్నిటికంటే ముఖ్యంగా 2019 నాటి నాలుగో నంబరు బలహీనతను అధిగమిచింది. కేఎల్ రాహుల్ కోలుకుని తిరిగి రావడమే కాక.. ఆసియా కప్ లో రాణించి నాలుగో నంబరు స్థానంపై బెంగ తీర్చాడు. మరో ముఖ్యమైన అంశం.. పేసర్ జస్ప్రీత్ బుమ్రా. ఏడాది తర్వాతి తిరిగి జట్టులోకి వచ్చిన అతడు పూర్తిగా కోలుకున్నట్లు కనిపిస్తున్నాడు. శుబ్ మన్ గిల్, ఇషాన్ కిషన్ వంటి కుర్రాళ్లకు రోహిత్, కోహ్లి వంటి సీనియర్లు అండగా ఉంటే చాలు. నాలుగేళ్ల నుంచి మరింత మెరుగైన రవీంద్ర జడేజా స్పిన్ ఆల్ రౌండ్ నైపుణ్యం జట్టుకు ప్లస్ పాయింట్. ఈ సారి ప్రపంచ కప్ లో టీమిండియా తురుపుముక్క హైదరాబాదీ పేసర్ మొహమ్మద్ సిరాజ్. ఆసియా కప్ ఫైనల్లో అతడి బౌలింగ్ చూశాక ఎవరైనా ఇదే మాట అంటారు. అందులోనూ సొంతగడ్డపై జరగనున్న మ్యాచ్ లలో సిరాజ్ ఇంకెలాంటి ప్రదర్శన చేస్తాడో అన్న భారీ అంచనాలున్నాయి. మరోవైపు ఏడాదిగా సిరాజ్ అత్యంత నిలకడగా రాణిస్తున్నాడు.




## కమ్యూనిస్టు పార్టీలకు కాంగ్రెస్ కూడా హ్యాండిచ్చిందా.?

అటువంటి పరిస్థితి కనిపించడం లేదు. గురువారం హైదరాబాద్ లో ఉభయ కమ్యూనిస్ట్ పార్టీల నేతలు సమావేశం అయ్యాయి. వచ్చే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్‌తో పొత్తు అంశంపై చర్చించలేదని అంటున్నారు. అక్టోబర్ 1న మరోసారి తాము కలిసి పోటీ చేయబోయే స్థానాలపై చర్చిస్తామన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆలోచన బీజేపీకి సహకరించేలా ఉందని బీజేపీ కోసమే ఎంఐఎం థర్డ్ ఫ్రంట్ ఆలోచన చేస్తున్నరని వామపక్షాలు విమర్శిస్తున్నాయి.

### ఆసక్తి చూపని కాంగ్రెస్

కమ్యూనిస్టులతో పొత్తుపై కాంగ్రెస్ సీనియర్ నేతలు భిన్నంగా స్పందిస్తున్నారు. పొత్తుకు అభ్యంతరం లేదని చెప్పిన నేతల్లో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పినా మరో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రం వ్యతిరేకించారని అంటున్నారు. పొత్తు వల్ల గెలిచే సీట్లు వదులుకోవాల్సి వస్తుందని, పైగా ఓట్ల మార్పిడి జరగదని వాదిస్తున్నారు. నల్గొండ, భువనగిరి ఎంపీ సెగ్మెంట్ల పరి ధిలోని 9 నియోజకవర్గాల్లో కమ్యూనిస్టులకు మంచి ఓటు బ్యాంక్ ఉందని.. పొత్తులు పెట్టుకుంటే ప్రయోజనమేనని మరికొందరు వాదిస్తున్నారు. రానీ పొత్తు వల్ల కాంగ్రెస్ సీట్లు త్యాగం చేయాల్సిన పరిస్థితి వస్తే పార్టీకి నష్టమని సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ పొ త్తు కుదిరితే మాత్రం దాన్ని పార్లమెంట్ ఎన్నికల వరకు కొనసాగించాల్సిన పరిస్థితి వస్తుందని అంటున్నారు. కమ్యూనిస్టు నేతలు.. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రేతోనూ సమావేశం అయ్యారు. కానీ ఎలాంటి ఫలితమూ రాలేదు.

### కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోటీ చేయడానికి సన్నాహాలు

కమ్యూనిస్టులకు బలం ఉన్న జిల్లాలు ఖమ్మం, నల్లగొండ. ఇటీవల చేరికలతో ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ హౌస్ ఫుల్ అయింది. బలమైన నేతలు వచ్చి చేరారు. దీంతో అక్కడ ఒక్క సీటు కూడా కేటాయించే పరిస్థితి లేదు. నల్లగొండ జిల్లాలో మొదటి నుంచి కాంగ్రెస్ కు బలమైన నాయకత్వ ఉంది. ఆ జిల్లాలోనూ సీట్లు కేటాయించలేరు. ఈ కారణంగానే పొత్తులపై కాంగ్రెస్ వెనుకడుగు వేస్తున్నట్లుగా భావిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్

అవుతోంది. ఐబీ సంస్థతో పాఠశాల విద్యా శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. దీనికి మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. ఇప్పటికే ఆంగ్ల భాషలో పరిజ్ఞానం పెంపొందించేందుకు మూడో తరగతి విద్యార్థులకు టోఫెల్ శిక్షణ ఇస్తోంది. తాజా ఒప్పందంతో ఒకటవ తరగతి నుంచి ఐబీ సిలబస్‌ను ప్రవేశపెడుతోంది. దశలవారీగా ఉన్నత తరగతులకు విస్తరించనుంది. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో మాత్రమే ఐబీ సిలబస్ అందుబాటులో ఉందన్నారు ముఖ్యమంత్రి జగన్. ఇప్పుడు మన పిల్లలకు అందిస్తున్నామని, రాష్ట్రంలో 'ఐబీ' సిలబస్‌ను ప్రవేశపెట్టడం చారిత్రక ఘట్టమన్నారు. ఐబీలో చదువుకున్న విద్యార్థులకు ప్రపంచ వ్యాప్తంగా ఏ యూనివర్సిటీకి వెళ్లినా మంచి అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రశ్నలు వేసే విధానం, వాటికి సమాధానాలు నేర్చుకునే విధానం నిజ జీవితాలకు దగ్గరగా ఉంటుందన్నారు జగన్. ఇప్పటికే మూడో తరగతి నుంచి విద్యార్థులకు వారానికి ఆరు రోజులు, రోజూ గంట పాటు టోఫెల్ శిక్షణ ఇప్పిస్తున్నామని వెల్లడించారు. వీరంతా 8, 9 తరగతులకు వచ్చే సరికి మంచి నైపుణ్యం సాధిస్తారని, ఇంగ్లిషులో పరిజ్ఞానం బాగా పెరుగుతుందన్నారు.

### కేబినెట్ లో మరికొన్ని నిర్ణయాలు

సీపీఎస్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులకు మేలు చేకూరుస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రిటైర్మెంట్ సీపీఎస్ ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రతిపాదించిన గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ అమలుకు ముందడుగు వేసింది. ఏపీజీపీఎస్ బిల్లు%--%2023ను ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్టనుంది. ప్రభుత్వ శాఖల్లో 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు కాంట్రాక్టు పద్ధతిలో నియమితులైన సుమారు 10 వేల మందికిపైగా ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ బిల్లు అసెంబ్లీ ముందుకు తీసుకురానుంది. ఆంధ్రప్రదేశ్ భూదాన్%--%గ్రామదాన్ యాక్టు 1965 సవరణలతో కూడిన డ్రాఫ్ట్ బిల్లుకు కేబినెట్ ఆమోదించింది. బలహీన వర్గాలు, పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం భూమిని మంజూరు చేసే అధికారాన్ని బోర్డు కల్పించేలా చట్టంలో మార్పు చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే చట్ట సవరణకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల కోసం జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సహం పేరుతో అవార్డులను అందజేయనున్నారు. యూపీఎస్సీ పరీక్షల్లో ప్రిలిమనరీ, మెయిన్స్ రెండు విభాగాల్లో ఉత్తీర్ణులై సామాజిక, ఆర్థిక, విద్యాపరంగా వెనుకబడిన పేద అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించనున్నారు. ప్రిలిమ్స్‌లో క్వాలిఫై అయితే రూ.లక్ష, మెయిన్స్‌కు అర్హత సాధిస్తే అదనంగా మరో రూ.50 వేలు నగదు ప్రోత్సాహకం అందించనుంది ఏపీ సర్కార్. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వర్సిటీస్ యాక్టు%--%2016 చట్ట సవరణకు అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టనుంది. ఇప్పుడున్న ప్రైవేటు కాలేజీలను వర్సిటీలుగా మారిస్తే వచ్చే అదనపు సీట్లలో 35 శాతం సీట్లు కన్వీనర్ కోటాలోకి వస్తాయి. దీనివల్ల పేద విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుంది.

## చంద్రబాబును జైల్లో అంతం చేసే కుట్ర

సీఎం జగన్‌దే బాధ్యతన్నారు జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్. ఆయన్ను జైలులో అంతం చేసేందుకే చంద్రబాబును అరెస్టు చేశారని అనుమానం ఉందన్నారు. చంద్రబాబుకు జైల్లో హాని తలపెట్టేలా సర్కారు కుట్ర పన్నుతోందని.. జైలు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. నారా లోకేష్ తన ట్వీట్‌లో "సైకో జగన్ చంద్రబాబు గారిని అక్రమ అరెస్ట్ చేయించింది, జైలులోనే అంతం చేసేందుకే అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఆధారాలు లేని కేసులో అరెస్టు చేసి బెయిల్ రాకుండా రాజమండ్రి సెంట్రల్ జైల్లోకి పంపించింది ప్లాన్ చేస్తున్నారు. జెడ్ ప్లస్ భద్రతలో ఉన్న ప్రతిపక్షనేతకి జైలులో హాని తలపెట్టేలా సర్కారు కుట్ర సాగుతోంది. బాబు గారికి జైలులో భద్రత లేదు, విపరీతమైన దోమలు కుడుతున్నాయని చెప్పినా జైలు అధికారులు పట్టించుకోవడం లేదు. జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ డెంగ్యూ బారినపడి మరణించారు.

బాబు గారికి ఇలాగే చేయాలని సైకో కుతంత్రాలు అమలు చేస్తున్నారు. చంద్రబాబు గారికి ఏం జరిగినా సైకో జగన్ దే బాధ్యత" అంటూ ఘాటుగా స్పందించారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీ గంజేటి వీర వెంకట సత్యనారాయణ మృతిపై జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ స్పందించారు. దోపిడీ కేసులో ఈనెల 6న సత్యనారాయణ జైలుకు వచ్చారని జ్వరం, ఫిట్స్‌లక్షణాలు కనిపించడంతో 7న రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించామన్నారు. అత్యవసర వైద్య సహాయం కోసం ఈనెల 19న కాకినాడ జీజీహెచ్‌కు తరలించామని డెంగ్యూతో రిమాండ్ ఖైదీ బుధవారం మృతిచెందారని తెలిపారు. జైలులో దోమల నివారణకు సంబంధిత శాఖతో కలిసి చర్యలు చేపట్టామన్నారు. ఫాగింగ్ చేశామని మళ్లీ కూడా చేస్తామని చెప్పారు. జైలులో దోమల బాధ్యా ఆనవాళ్లేమీ లేవని డీఐజీ తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తాము జైల్లో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

### చంద్రబాబు భద్రతపై మొదటి నుంచి టీడీపీ అనుమానం

చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించినప్పటి నుంచి ఆయన భద్రతపై టీడీపీ లీడర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సెక్యూరిటీ రీజన్స్ ఒక కారణమైతే అక్కడి సౌకర్యాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ములాఖత్ తర్వాత మాట్లాడిన భువనేశ్వరికానీ, యనమల రామకృష్ణుడు కానీ ఈ దోమల విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. దోమలు విపరీతంగా ఉన్నాయన్నారు. వాటి నివారణకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. నెట్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ పెట్టలేదని విమర్శించారు.

## రుణమాఫీకి మరో వెయ్యి కోట్లు విడుదల

రూ. 11,812 కోట్లు విడుదల చేసింది. ఇంకా 8.26 లక్షల మంది రైతులకు రుణ మాఫీ జరగాల్సి ఉంది. వీరికి మరో రూ. 8,000 కోట్లను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. కాగా, రుణ మాఫీ కోసం మొత్తం రూ. 19,000 కోట్లను కేటాయించినట్లు ప్రభుత్వం ఇప్పటికే తెలిపింది. అర్హులైన వారందరికీ రుణ మాఫీ ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేసింది.తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ శాంతి కుమారి సమావేశం నిర్వహించారు. రుణ మాఫీ, గృహ లక్ష్మి, పింఛన్లు, ఎరువుల పంపిణీ సహా ఇతర కీలక అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆమె సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణ మాఫీ పూర్తయిన రైతులందరికీ బ్యాంకులు వెంటనే కొత్త పంట రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాగా, బ్యాంకు ఖాతాలు సరిగ్గా లేకపోవడం, ఇతరత్రా కారణాల వల్ల ఇంకా చాలా మంది రుణ మాఫీ డబ్బులు పొందలేకపోయారు. వీరందరికీ కూడా త్వరలోనే రుణ మాఫీ డబ్బులు అందుతాయని ప్రభుత్వం ఇప్పటికే తెలిపింది. సరైన బ్యాంకు వివరాలు సమర్పిస్తే సరిపోతుందని పేర్కొంది. లేదా ఆధార్ కార్డుతో లింక్ అయిన బ్యాంకు వివరాలు, పీఎం కిసాన్ బ్యాంకు వివరాలను పరిశీలించి లబ్ధిదారుల ఖాతాల్లోనే రుణ మాఫీ డబ్బులు నేరుగా జమ చేస్తామని తెలిపింది.

## డబుల్ బెడ్రూము ఇళ్ల కోసం
## ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు

30 వేల ఇళ్ల పంపిణీ పూర్తి అయిందని తెలిపారు. మిగిలిన 70 వేల డబుల్ బెడ్రూము ఇళ్లను కూడా అత్యంత పారదర్శకంగా రాబోయే నెల, నెలన్నర కాలంలో అర్హులైన వారికి అందజేస్తామని వెల్లడించారు.

### కాంగ్రెస్, బీజేపీ నాయకులకూ ఇళ్ల పంపిణీ

దుండిగల్ లోని 4 వేల ఇళ్లు కట్టేందుకు ఒక్కో ఇంటికి రూ.10 లక్షల చొప్పున ఖర్చు అయినట్లు కేటీఆర్ వెల్లడించారు. లక్ష ఇళ్లు హైదరాబాద్ లో నిర్మిస్తే రూ.9,718 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసినట్లు తెలిపారు. ఒక్కో డబుల్ బెడ్రూము ఇల్లు కట్టేందుకు ప్రభుత్వానికి అయిన ఖర్చు రూ. 10 లక్షలుగా పేర్కొన్నారు. కానీ లక్ష ఇళ్ల మొత్తానికి మార్కెట్ విలువ రూ. 50 వేల నుంచి రూ. 60 వేల కోట్ల వరకు ఉందని తెలిపారు. ఆ ఆస్తులను కేసీఆర్ సర్కారు పేదల చేతిలో పెడుతున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్రూము ఇళ్ల పంపిణీ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని, ఒక్క రూపాయి కూడా లంచం చెల్లించాల్సిన అవసరం లేదని కేటీఆర్ తెలిపారు. ఎంత పాదర్శకంగా రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ జరుగుతుందో చెప్పడానికి కేటీఆర్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. జగద్గిరిగుట్ట డివిజన్ 126వవ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కౌసల్యకు మొదటి విడతలో డబుల్ బెడ్రూము ఇల్లు వచ్చిందని.. అదే డివిజన్ లోని బీజేపీ నాయకురాలు సునీతకు కూడా తొలి విడతలోనే ఇల్లు వచ్చినట్లు కేటీఆర్ తెలిపారు.ఇవాళ దాదాపు 13,300 డబుల్ బెడ్రూమ్ ఇళ్లు పంపిణీ చేస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఇవాళ్టితో హైదరాబాద్ లో కట్టిన లక్షల ఇళ్లలో 30 వేల ఇళ్లు పంపిణీ పూర్తి చేసినట్లు వెల్లడించారు. మిగతావి కూడా రాబోయే నెల, నెలన్నర కాలంలో పారదర్శకంగా పంపిణీ చేస్తామన్నారు. కేసీఆర్ ఆలోచన మేరకు ఈ ఒక్క రోజే 8 ప్రాంతాల్లో 13,300 ఇళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు 470, దళితులకు 1,923.. గిరిజనులకు 655, మిగిలిన వారికి 8,652 పంపిణీ చేశామన్నారు. భారతదేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేనివిధంగా 560 చదరపు అడుగుల్లో ఉచితంగా ఇళ్లు కట్టించి ఇచ్చే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని కేటీఆర్ అన్నారు. 73 వేల కోట్లు రైతుబంధుతో పాటు దళితబంధు లను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని మంత్రి కేటీఆర్ తెలిపారు. కరోనా వల్ల రాష్ట్రంలో డబుల్ బెడ్రూములు ఆలస్యం అయిన మాట వాస్తవమని తెలిపారు. పారదర్శకంగా 3.5 లక్షల ఇళ్లను కట్టించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. 9 ఏళ్లలో అభివృద్ధి, సంక్షేమంతో తెలంగాణ రాష్ట్రం పద్ధతిగా అగ్రస్థానానికి ఎదిగిందని తెలిపారు. 9 ఏళ్ల క్రితం ఖాళీ బిందెలు, కరెంట్ కష్టాలు, అధ్వానపు రోడ్లు ఉండేవని, వాటన్నింటిని తుడిచేసి నవ తెలంగాణను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మొబైల్ అలర్ట్ మెసేజ్‌తో భయపడిన జనం

ఎక్కడి నుంచి వచ్చిందో .. ఎందుకు వచ్చిందో తెలియక చాలా మంది వినియోగదారులు భయపడ్డారు. గందరగోళానికి గురయ్యారు. కొందరు సెల్ ఫోన్స్ హ్యాకయ్యాయని భయపడ్డారు. ఫోన్లు రీస్టార్ట్ చేయడం, రిపేర్ కు ఇవ్వడం చేశారు. కొందరైతే ఏదో జరిగిపోతుందని ఆందోళన చెందారు. దీనిపై చాలా మంది సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. అయితే దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రం తెలిపింది. ఈ మెసేజ్ కేంద్రమే పంపినట్లు చెప్పింది. ఇప్పటికే చాలా మందికి ఇలాంటి మెసేజ్ లు రాగా తాజాగా ఈ రోజు భారీ సంఖ్యలో టెలికామ్ వినియోగదారులకు మెసేజ్ లు వచ్చాయి. ఇంది భారత ప్రభుత్వ టెలికమ్యురీనికేషన్ కు చెందిన విభాగానికి చెందిన టెస్టింగ్ మెసేజ్ అని తెలిపింది. దీనిపై ఎలాంటి ఆందోళన వద్దని స్పష్టం చేసింది.జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ రూపొందించిన పాన్ ఇండియా ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్ ను పరీక్షించేందుకు ఈ మెసేజ్ పంపినట్లు పేర్కొంది. విపత్తు, నిర్వహణ, పబ్లిక సేఫ్టీలో భాగంగా ఈ మెసేజ్ లు పంపినట్లు స్పష్టం చేసింది. ఈ మెసేజ్ లో భారత ప్రభుత్వ టెలికామ్యూనికేషన్ విభాగం ద్వారా సెల్ ప్రసారం ద్వారా పంపబడిన పరీక్ష సందేశం. దయచేసి ఈ సందేశాన్ని విస్మరించండి. ఎందుకంటే మీ వైపు నుంచి ఎటువంటి చర్య అవసరం లేదు. ఈ దేశం నేషనల్ డిజాస్టర్ నిర్వహణ అథారిటీ అమలు చేస్తున్న టెస్ట్ ఇండియా ఎమర్జెన్సీ వ్యవస్థకు పంపబడింది అని మెసేజ్ లో ఉంది. అలాగే మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది, ప్రజా భద్రత మరియు అత్యవసర సమయంలో సకాలంలో హెచ్చరికలు అందిస్తాయి. అంటూ 21-09-2023 తేదితో పాటు సమయాన్ని కూడా మెన్షన్ చేశారు. ఈ మెసేజ్ ఇంగ్లీష్, హిందీ, తెలుగు బాషాల్లో వచ్చింది.

## బీసీలకు అండగా టీడీపీ

**గూడూరు** బీసీలకు అండగా నిలిచి వారికి వెన్నుదన్నుగా నిలిచి ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు . మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి కేంద్ర కమిటీ మేరకు బాబుతో మేము కార్యక్రమంలో భాగంగా బుధవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి . ఈ దేశంలో టిడిపికి చెందిన బీసీ నాయకులు పాల్గొన్నారు . గూడూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి . ఈ సందర్భంగా గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు . రాష్ట్రంలో సి ఓటర్ సంస్థ నిర్వహించిన సర్వేలో తెలుగుదేశం పార్టీకి 65 శాతం మంది ప్రజలు మద్దతు తెలిపారని సర్వే రిపోర్ట్ లో వెల్లడినట్లు పేర్కొన్నారు . వైసీపీ పార్టీ సానుభూతిపరులలో 40 శాతం వరకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం కారణంగా సెల్ఫ్ గోల్ వేసుకున్నట్లు ఉందని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సర్వే ద్వారా వెల్లడైనట్లు తెలిపారు . చంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్టు చేయడంతో వైసీపీ పార్టీ బంగాళాఖాతంలో కలిసిపోయినట్లు అయిందని ఆయన తెలిపారు . వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలు మైనారిటీలు ఎస్సీ ఎస్టీలపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . గూడూరు పట్టణానికి చెందిన వైసిపి నాయకుడు రవీందర్ రెడ్డి బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు . సునీల్ కుమార్ రవీందర్ రెడ్డి మెడలో పార్టీ కండువా కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన బీసీ నాయకులు పాల్గొన్నారు .

## ఉగ్రవాదుల అడ్డా కెనడా

అతివాదులకు కెనడా అడ్డాగా మారిందని ఘాటుగా స్పందించింది. భారత్, కెనడాల మధ్య దౌత్యపరంగా టెన్షన్ వాతావరణం నెలకొన్న కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరీందమ్ బాగ్చి మాట్లాడారు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండొచ్చని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలను కొట్టిపారేశారు. అవన్నీ రాజకీయంగా లబ్ధిపొందేందుకే మాట్లాడినట్లు ఆరోపించారు. భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమేనన్న అరిందమ్ బాగ్చీ హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు సంబంధించి కెనడా ఎలాంటి సమాచారం భారత్‌కు అందించలేదని తెలిపారు.కానీ కెనడాలో భారత్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న నేరపూరిత కార్యకలాపాలు, వ్యతిరేక శక్తులకు సంబంధించి అన్ని ఆధారాలను ఆ దేశానికి ఇచ్చినా స్పందించలేదని మండిపడ్డారు. 20 నుంచి 25 మంది ఖలిస్థానీ ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాలని గత కొన్నేళ్లుగా కెనడాకు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ఆ దేశం పట్టించుకోలేదని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పినా వినలేదని పేర్కొన్నారు. వ్యవస్థీకృత నేరాలకు కెనడా అడ్డాగా మారుతోందని తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా మారుతోందని మండిపడ్డారు. ప్రపంచ దేశాల ముందు పరువు పోతున్న విషయాన్ని కెనడా గుర్తించాలని అరిందమ్ బాగ్చి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ఇక కెనడియన్లకు వీసాలు నిలిపివేయడంపై స్పందించిన అరిందమ్ బాగ్చి.. కెనడాలోని భారత హై కమిషన్లు, కాన్సులేట్లకు బెదిరింపులు పెరుగుతున్నాయని తెలిపారు. దీంతో అక్కడి పనులకు ఆటంకం కలుగుతోందని.. భద్రతాపరంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న కారణంగానే కెనడియన్ల వీసా దరఖాస్తుల ప్రక్రియను నిలిపివేసినట్లు చెప్పారు. కేవలం కెనడా నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కెనడియన్లు దరఖాస్తులు చేసుకున్నా వారికి వీసాలు ఇవ్వలేమని స్పష్టం చేశారు. కెనడియన్లను భారత్‌కు రాకుండా ఆపాలి అనేది తమ విధానం కాదని.. ఈ వీసాల నిలిపివేతకు ముందు ఇచ్చిన వీసాలతో ఎప్పుడైనా వారు భారత్‌కు రావచ్చని స్పష్టం చేశారు. భారత్‌లో కెనడా దౌత్యవేత్తలు ఎక్కువగా ఉన్నారని అరిందమ్ బాగ్చి తెలిపారు. ఇరు దేశాల్లో దౌత్యవేత్తలు సమానంగా ఉండాలని కెనడాలో భారత దౌత్య వేత్తలతో పోల్చితే.. భారత్‌లో కెనడా దౌత్యవేత్తల సంఖ్య చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. భారత దేశ అంతర్గత విషయాల్లో కూడా కెనడా దౌత్యవేత్తలు జోక్యం చేసుకుంటున్నారని తెలిపారు.

## ఎలుగుబంటి సంచారం

**మహానంది** నంద్యాల జిల్లా మహానంది గ్రామంలో గత మూడు రోజుల నుండి ఆలయ సమీప ప్రాంతాల్లో ఎలుగుబంటి తిష్ట వేసింది. మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులు గ్రామస్తులు తీవ్ర భయాందో ళనకు గురవుతున్నారు. ఆలయ అధికారులు అటవి శాఖ అధికారుల కు విషయం తెలిపి, భక్తులకు గ్రామస్తులకు మైకుల ద్వారా జాగ్రత్తలు సూచనలు తెలుపుతున్నారు. అటవీశాఖ అధికారులు ఎలుగుబం టిని పట్టుకునేందుకు చర్యలు తీసు కోకుండా కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

## సొంత పార్టీ నేతలపైనే రాములమ్మ ఆగ్రహం

అందుకు బలం చేకూరుస్తున్నాయి.

**కావాలనే దుష్ప్రచారం**

సొంత పార్టీ నేతలపై బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి రాములమ్మ దూరమన్న ప్రచారాన్ని ఆమె ఖండించారు. చిట్‌చాట్‌ల పేరుతో ఏదో ఒక వ్యూహంతో చేసే కార్యాచరణ తనకు లేదని, పరోక్షంగా ఈటలకు రాజేందర్‌కు కౌంటర్ ఇచ్చారు. పార్టీకి ఏది ముఖ్యమో ఆ అంశాలను పార్టీ ప్రధాన నాయకులకు ఈ నెల 16న ముఖ్యనేతల సమావేశంలో తాను స్పష్టంగా తెలియజేసినట్లు పేర్కొన్నారు. పార్టీ నేతలకు చెప్పిన అంశాలను లీకేజ్‌ల పేరుతో బయటకు చెప్పడాన్ని తాను వ్యతిరేకిస్తానని అన్నారు. బీజేపీలోని కొంతమంది నేతలు పనిగట్టుకుకొని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. బీజేపీకి రాములమ్మ దూరమంటూ తనపై సోషల్ మీడియా ద్వారా చేయిస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు విజయశాంతి తెలిపారు.

### కోవర్టులు మీరే.. కాదు మీరే

సీఎం కేసీఆర్‌కు కోవర్టులు ఉన్నారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గతంలో కామెంట్స్ చేశారు. వాటిపై రాములమ్మ విజయశాంతి స్పందించారు. ఎవరో ఆ కోవర్టులు బయటపెట్టాలని కోరారు. అప్పటి నుంచి ఈ ఇద్దరు నేతల మధ్య పడటం లేదని సమాచారం. బండి సంజయ్‌ను జాతీయ కార్యవర్గంలోకి తీసుకుంటే? ఈటల రాజేందర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వాలని హైకమాండ్ నిర్ణయం తీసుకుందని, ఆ ప్రతిపాదనకు రాములమ్మ అడ్డు పడ్డారని గుసగుసలు వచ్చాయి. అప్పటినుంచి ఈటల రాజేందర్ వర్సెస్ విజయశాంతి మధ్య డైలాగ్ వార్ జరుగుతూనే ఉంది. బీజేపీలో బీఆర్ఎస్ కోవర్టులను పేర్లతో సహా బయటపెట్టాలని విజయశాంతి డిమాండ్ చేశారు. కోవర్టులతో పార్టీకి నష్టమేనని, నిజంగా కోవర్టులు ఉంటే వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని విజయశాంతి అన్నారు. కోవర్టుల గురించి చెప్పి పార్టీకి మేలు చేసినవారు అవుతారని ఈటల రాజేందర్‌కు సూచించారు. ఊరికే కోవర్టులు అని చెప్పి తప్పించుకోవడం సరికాదన్నారు. దొంగతనం జరిగితే ఆ దొంగను పట్టుకోవాల్సిన బాధ్యత ఉండదా అని అడిగారు. వారిని పోలీసులకు ఎలా అప్పగిస్తామో.. కోవర్టుల గురించి హైకమాండ్‌కు తెలియజేయాలని కోరారు. దీనిపై అప్పటి బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ రంగంలోకి దిగాల్సి వచ్చింది. బీజేపీలో కోవర్టులు ఉండరని తేల్చి చెప్పారు. సిద్ధాంతం కలిగిన పార్టీలో కోవర్టులకు ఆస్కారం లేదన్నారు. ఈటల, రాములమ్మ మధ్య జరుగుతున్న మాటల యుద్ధాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. గతంలో ఈటల, విజయశాంతి బీఆర్ఎస్(గతంలో టీఆర్ఎస్) పార్టీలో కలిసి పనిచేశారు. విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఈటల రాజేందర్ మాత్రం ఉద్యమం సమయం నుంచి బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. తరువాత ఇద్దరూ బీజేపీ కండువా కప్పుకున్నారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య ఆధిపత్య ధోరణి కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంచనా.

## చంద్రబాబు కస్టడీ పిటిషన్ వాయిదా

వాదనలను విన్న న్యాయమూర్తి తీర్పును గురువారానికి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా తీర్పు మరోసారి వాయిదా పడింది. చంద్రబాబు రిమాండ్ ముగుస్తున్నందున కస్టడీ ఇవ్వాలని సిఐడీ తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై నేడు ఉదయం 10.30 గంటలకు తీర్పు వెలువరించనున్నట్టు ఏసీబీ కోర్టు జడ్జి న్యాయమూర్తి తెలిపారు. చంద్రబాబు నాయుడు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉంది. ఈ పిటిషన్‌కు సంబంధించిన వివరాల గురించి ఏసీబీ కోర్టు జడ్జి ఆరా తీశారు. శుక్రవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్ లిస్ట్ అయితే, తీర్పు వాయిదా వేస్తామని, క్వాష్ పిటిషన్ లిస్ట్ కాకపోతే తీర్పు వెలువరిస్తామని న్యాయమూర్తి తెలిపారు.

### మరో కేసులో పిటిషన్ దాఖలు చేసిన సీఐడీ

మరోవైపు ఏసీబీ కోర్టులో సీఐడీ మరో పిటిషన్ దాఖలు చేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు నాయుడిని విచారించేందుకు 5 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ రేపు విచారణకు వచ్చే అవకాశం ఉంది.

### పోలీసు కస్టడీలో విచారిస్తే తప్పేంటి.?

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును విచారించేందుకు పోలీసు కస్టడీకి ఇవ్వాల్సిన అవసరంలేదని ఆయన తరఫు న్యాయవాదులు బుధవారం వాదించారు. 5 రోజుల కస్టడీకి ఇవ్వాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చాలని కోరారు. పోలీసు కస్టడీ పేరుతో విచారణ చేసి, ఆ వివరాలను ఎంపిక చేసుకున్న ఛానళ్ల ద్వారా ప్రచారం చేసి ప్రజల్లో చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయాలనే లక్ష్యంతో దర్యాప్తు సంస్థ వ్యవహరిస్తోందంటూ సంచలన ఆరోపణలు చేశారు. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, ప్రత్యేక పీపీ వివేకానంద వాదనలు వినిపించారు. అరెస్టు అనంతరం పూర్తి స్థాయిలో విచారించడానికి తగిన సమయం లేదన్నారు. చంద్రబాబును పోలీసు కస్టడీలో విచారిస్తే తప్పేంటని అన్నారు. ఈ కేసులో విచారణకు సహకరించాలని నోటీసు ఇస్తే ఇద్దరు విదేశాలకు వెళ్లిపోయారని, షెల్ కంపెనీలకు మళ్లించిన ప్రజాధనం ఎవరికి చేరిందనేది ఇంకా తేల్చాల్సి ఉందని వివరించారు. ఇది రూ. 371 కోట్ల ప్రజాధనానికి సంబంధించిన వ్యవహారమని వాస్తవాలు వెలికితీయాలంటే పోలీసు కస్టడీలో విచారణ అవసరం అని వాదించారు.

## అధికారమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ సెట్ రైట్

పరిణామాలు చోటు చేసుకుంటునాయో ఆ పార్టీ నేతలకు తెలుసు. అందుకే ఈసారి నేతలు జాగ్రత్త పడుతున్నారు. ఎన్నికల ముంగిట పార్టీ కకావికలం కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు.తెలంగాణ కాంగ్రెస్లో గతంలో పరిస్థితులు లేకుండా సీనియర్ నేతలందరినీ పార్టీ అధిష్టానం లైన్లో పెడుతుండడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. విపరీతమైన స్వేచ్ఛకు, అంతర్గత ప్రజాస్వామ్యానికి నిలువెత్తు నిదర్శనమైన కాంగ్రెస్ పార్టీ ఇలా చేయడం పట్ల రాజకీయ వర్గాలు ఒకింత విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికలకు సంబంధించి కమిటీల్లో ప్రాధాన్యం దక్కడం లేదని అనుకుంటున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధు యాష్కి గౌడ్ కు తాజాగా స్క్రీనింగ్ కమిటీ లో చోటు కల్పించారు. మరోవైపు సీనియర్ నేతలకు టికెట్ పై ఇబ్బంది లేదని చెప్పడానికి 40 మంది పేరుతో ఒక జాబితాను విడుదల చేశారు. విశ్వసనీ వర్గాల సమాచారం ప్రకారం తొలి జాబితాలో కొంతమంది అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తుందని తెలుస్తోంది. ఈ జాబితాలో సీనియర్ నేతలందరికీ టికెట్ లభించినట్టు తెలుస్తోంది. తీవ్రమైన పోటీ ఉన్నచోట పెండింగ్ పెట్టినట్టు సమాచారం. వైపు త్వరలో ప్రారంభించబోయే బస్సు యాత్రకు కాంగ్రెస్ హై కమాండ్ ప్లాన్ చేసింది.

పార్టీ ముఖ్య నేతలతో ఉత్తర తెలంగాణ ప్రాంతం నుంచి ఈ యాత్రను మొదలు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అయితే దీనికి సంబంధించిన తేదీలను త్వరలో ఖరారు చేయనున్నారు. ఈ యాత్రలో పార్టీకి సంబంధించిన నేతలు మొత్తం పాల్గొనే అవకాశం ఉంది. ఈ యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ స్థిరంగా ఉందని, స్థిరమైన పాలన అందిస్తుందని ప్రజలకు చాటి చెప్పడమే దీని ఉద్దేశమని పార్టీ వర్గాలు అంటున్నాయి. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీలో గత కొంతకాలంగా అసంతృప్తి స్వరాలు తగ్గిపోయాయి. రేవంత్ రెడ్డి ఆధిపత్యం పెరిగిపోయిందని మొన్నటిదాకా విమర్శలు చేసిన నాయకులు ఇప్పుడు చల్లారిపోయారు. హై కమాండ్ కూడా రేవంత్ రెడ్డికి పూర్తిగా చార్జ్ ఇవ్వలేదని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే ఊరుకునేది లేదనే సంకేతాలు ఇవ్వడంతో అసంతృప్తి స్వరాలు ఒక్కసారిగా మూగబోయాయి. ఇక ఈ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ లైన్లోకి వచ్చిందని కార్యకర్తలు అనుకుంటున్నారు. ఇప్పటికైతే పరిస్థితి బాగానే ఉంది గాని ,ఎన్నికల వరకు ఏం జరుగుతుందోనని వారు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎల్బీ నగర్ నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో దిగేందుకు మధుయాష్కి గౌడ్ దరఖాస్తు చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీలో ముసలం మొదలైంది. ఇక్కడి నుండి పోటీ చేసేందుకు పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డిలు సంవత్సరాలుగా తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. టీపీసీసీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడుగూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ తాను స్థానికుడినే అంటూ ఎల్బీ నగర్ నుండి పోటీ చేసేందుకు ముందుకు రావడంతో సెగ్మెంట్ కాంగ్రెస్ నాయకులలో ఆందోళన మొదలైంది. ఆయన రాకను వ్యతిరేకిస్తున్న వారు ఏకంగా గాంధీభవన్ లోనే ఆయనకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వేశారు. దీంతో ఎల్బీ నగర్ నుండి పోటీ ఆయన పోటీ చేసి విజయం సాధించడం అంత సులువు కాదనేది స్పష్టం కాగా గ్రూపు తగాదాలు బహిర్గతమయ్యాయి. అయితే ఇదంతా కుట్ర ప్రకారం చేస్తున్నారని ఎల్బీ నగర్‌లో తానే పోటీ చేస్తానని ఆయన అంటున్నారు

## ముక్కంటి ఆలయం తరుపున
## వరసిద్ధి వినాయకునికి పట్టు వస్త్రాలు

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నుండి కాణిపాకం లో జరుగుతున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి, స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను సమర్పించిన ఆలయ కార్యనిర్వహణ అధికారి కే.వీ.సాగర్ బాబు మరియు ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు ఈ కార్యక్రమంలో ఆలయ ఏ.ఈఓ ధనపాల్ ,టెంపుల్స్ ఇన్స్పెక్టర్లు హరి యాదవ్, సుబ్రహ్మణ్యం ఆలయ ప్రధాన అర్చకలు కరుణాకరన్ గురుకుల్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.



# పూజల కోసం వెళితే..

# పెళ్లి అంటూ ర్యూమర్

## - నటి సాయిపల్లవి పెళ్లిపై అసలు నిజం ఇదే

సాయి పల్లవి, దర్శకుడు రాజ్ కుమార్ పెరియాస్వామి పెళ్లి చేసుకున్నారు అని, ఇదే సాక్ష్యం అన్నట్లుగా దండలు వేసుకుని ఉన్న ఫోటోలను చాలా మంది షేర్ చేస్తున్నారు. సాయి పల్లవి ఈ మధ్య కాలంలో సినిమాలు కాస్త తగ్గించింది. పెళ్లి చేసుకోవడం కోసమే సాయి పల్లవి సినిమాలను తగ్గించి ఉంటుందేమో అంటూ కొందరు మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన పెళ్లి వార్తలు పూర్తిగా అవాస్తవం. ఒక సినిమా పూజా కార్యక్రమాల సందర్భంగా తమిళ్ సాంప్రదాయం ప్రకారం యూనిట్ సభ్యులు అంతా కూడా మెడలో దండలు వేసుకుని పూజ లో పాల్గొన్నారు. సాయి పల్లవి మరియు దర్శకుడు రాజ్ కుమార్ వరకు క్రాప్ చేసి చాలా మంది ఇద్దరి పెళ్లి అంటూ ప్రచారం చేస్తున్నారు. ఒబెనీ ఖీ।జీట - మల్లె తీగరోయ్ మనసే లాగుతోందిరోయ్..! శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుంది. ఆ సినిమా పూజా కార్యక్రమం సందర్భంగా మెడలో ఉన్న దండలతో కనిపించడంతో పెళ్లి వార్తలు మొదలు అయ్యాయి. సాయి పల్లవి తో విరాట పర్వం సినిమాను రూపొందించిన వేణు ఉడుగుల అసలు విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు. ఇన్నాళ్లు బ్రేక్ తీసుకున్న సాయి పల్లవి మెల్ల మెల్లగా స్పీడ్ పెంచింది. తెలుగు లో చాలా కాలం తర్వాత నాగ చైతన్య హీరోగా అల్లు అరవింద్ నిర్మిస్తున్న సినిమా లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికారికంగా ఈ సినిమా ప్రకటన వచ్చింది. హీరోయిన్ గా ఇంత బిజీగా ఉన్న సమయంలో సాయి పల్లవి పెళ్లి చేసుకోవడం అనేది పూర్తిగా అవాస్తవం అని తెలిసినా కూడా జనాలు మాత్రం ఫోటోలు చూడగానే ఏదో ఉంది అన్నట్లుగా నమ్ముతున్నారు.

## స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా రక్షిత్ అట్లూరి "నరకాసుర" సినిమాలోని 'నిన్ను వదిలి..' లిరికల్ సాంగ్ రిలీజ్



పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న సినిమా నరకాసుర. అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్స్ గా కనిపించబోతున్నారు. ఈ సినిమాను సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్స్ లో డాక్టర్ అజ్జ శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో తెలుగుతో పాటు హిందీ, తమిళ్, మళయాల, కన్నడ భాషల్లో నరకాసుర మూవీ రిలీజ్ కాబోతోంది.తాజాగా నరకాసుర చిత్రం నుంచి నిన్ను వదిలి అనే లిరికల్ సాంగ్ ను స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రిలీజ్ చేశారు. పాట చాలా బాగుందన్న ఆయన మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ తెలిపారు. తమ సినిమాలోని నిన్ను వదిలి పాటను రిలీజ్ చేసిన అనిల్ రావిపూడికి నరకాసుర టీమ్ మెంబర్స్ కృతజ్ఞతలు తెలిపారు.శ్రీరామ్ తపస్వి సాహిత్యాన్ని అందించిన ఈ పాటను ఏఐఎస్ నాఫాల్ రాజా బ్యూటిఫుల్ కంపోజిషన్ లో విజయ్ ప్రకాష్, చిన్మయి శ్రీపాద హార్ట్ టచింగ్ గా పాడారు. 'నిన్ను వదిలి నేనుండగలనా..నన్ను వదిలి నీవుండగలవా..ఇది నీ వాంఛ గాదే, నాకు ఏ వాంఛ లేదే..పంచభూతమ్ములు అనుకున్నా..విధిని ఆపవులే..'అంటూ ప్రేమలోని ఎమోషనల్ బాండింగ్ చూపిస్తూ సాగుతుందీ పాట. అందమైన ఈ పాటను అంతే అందంగా పిక్చరైజ్ చేసినట్లు లిరికల్ సాంగ్ లోని విజువల్స్ ద్వారా తెలుస్తోంది.నటీనటులు - రక్షిత్ అట్లూరి, అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్, శత్రు, నాజర్, చరణ్ రాజ్, తేజ చరణ్ రాజ్, శ్రీమాన్, గాయత్రి రవిశంకర్ తదితరులు

## శర్వాకు జోడిగా

# కృతి శెట్టి..



కృతికి బర్త్ డే విషెస్ తెలియజేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వరుస సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మిస్తోంది. ఈ సంస్థ నిర్మిస్తున్న చిత్రాల్లో శర్వానంద్ 35వ సినిమా ఒకటి. భలే మంచి రోజు, శమంతకమణి, దేవ్ దాస్, హీరో వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న శ్రీరామ్ ఆదిత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మొదటి చిత్రం ×ఉప్పెన× తోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగిన కృతి శెట్టి ఈ చిత్రంలో శర్వానంద్ కు జోడిగా నటిస్తోంది. ఈరోజు కృతి శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ వీడియోను రిలీజ్ చేసింది చిత్ర యూనిట్. ఈ వీడియోలో కృతి శెట్టి అందంగా, క్యూట్ గా కనిపిస్తూ అందర్నీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. ఒక షెడ్యూల్ మినహా మిగతా షూటింగ్ మొత్తం పూర్తయింది. అక్టోబర్ నుంచి ప్రచార కార్యక్రమాల వేగం పెంచనున్నారు. ఇంట్రెస్టింగ్ పాత్రలో శర్వానంద్ ఈ చిత్రంలో కనిపించనున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. విష్ణు శర్మ సినిమాటోగ్రఫీ చేస్తుండగా, ప్రవీణ్ పూడి ఎడిటింగ్ చేస్తున్నారు. జానీ షేక్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. నటీనటులు : శర్వానంద్, కృతి శెట్టి.

# అజిత్‌తో దూకుడు మిస్ అయిన శ్రీను వైట్ల



ప్రతి సినిమాతో ఫ్యాన్స్ ని అలరిస్తున్న అజిత్ డిఫరెంట్ కథలతో వస్తుంటారు. తెలుగు దర్శకులు తమిళ హీరోలను డైరెక్ట్ చేయడం కొత్తేమి కాదు. అయితే అజిత్ ని డైరెక్ట్ చేసే అవకాశం ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల మిస్ చేసుకున్నారట. సూపర్ స్టార్ మహేష్ తో దూకుడుతో శ్రీను వైట్ల అందుకున్న సక్సెస్ ఏంటో తెలిసిందే. టాలీవుడ్ స్టార్స్ ని డైరెక్ట్ చేసిన శ్రీను వైట్ల అజిత్ ని డైరెక్ట్ చేసే అవకాశం వచ్చిందట. ఒకసారి అజిత్ ని కలిసినప్పుడు ఆయన దూకుడు సినిమా చూసి బాగా నచ్చిందని అన్నారట. కుదిరితే దాన్ని తమిళంలో రీమేక్ చేద్దామని అన్నారట. అయితే అజిత్ దూకుడు రీమేక్ కు రెడీ అని చెప్పినా ఆ టైం లో శ్రీను వైట్ల ఎన్.టి.ఆర్ తో బాద్షా సినిమా చేస్తుండటం వల్ల ఆ ఛాన్స్ వదులుకున్నారట. అయితే శ్రీను వైట్ల కాదనే సరికి అజిత్ కూడా దూకుడు రీమేక్ ని లైట్ తీసుకున్నారట. ఏదైనా సినిమా ఒక భాషలో హిట్ అయితే ఆ డైరెక్టర్ అయితేనే ఏ భాషలో రీమేక్ చేసినా సరే న్యాయం చేస్తాడన్న నమ్మకం ఉంటుంది. అందుకే తెలుగులో కొన్ని తమిళ సినిమాలు రీమేక్ అయినా కూడా మాతృక దర్శకుడితోనే డైరెక్ట్ చేయిస్తారు. శ్రీను వైట్ల ఆ టైం లో ఫ్రీగా ఉండి ఉంటే అజిత్ సినిమా తన ఖాతాలో పడి ఉండేది. తమిళ దర్శకులు తెలుగు హీరోలతో సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తారు కానీ తెలుగు దర్శకులు తెలుగు మార్కెట్ దాటి బయటకు వెళ్లరు. ఎవరో ఒకరిద్దరు తప్ప ఇక్కడ సినిమాలు ఇక్కడ హీరోలతోనే సినిమాలు చేస్తుంటారు. అయితే ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్ ని శాసిస్తున్న టాలీవుడ్ లో వెరైటీ కాంబినేషన్స్ సెట్ అవుతున్నాయి. మరి ఈ క్రమంలో మళ్లీ శ్రీను వైట్లకి అజిత్ ని డైరెక్ట్ చేసే అవకాశం వస్తుందేమో చూడాలి. ఈమధ్య కెరీర్ పరంగా ఏమాత్రం ఫాం లో లేని శ్రీను వైట్ల రీసెంట్ గా గోపీచంద్ తో సినిమా ఫిక్స్ చేసుకున్నారు. ఈ సినిమాతో ఎలాగైనా తిరిగి ఫాం లోకి రావాలని చూస్తున్నారు.

# కేబుల్ రెడ్డిగా వస్తున్న సుహాస్

ప్రముఖ నటుడు సుహాస్ తొలుత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తన కెరీర్ ని మొదలుపెట్టాడు. హీరో పక్కన రోల్స్ చేసే సుహాస్ సడెన్ గా కలర్ ఫోటో మూవీతో హీరోగా మారాడు. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. కలర్ ఫోటో తో రూట్ మొత్తం మార్చేశాడు. ఆ సినిమాలో తన నటనతో అందరితో కన్నీళ్లు పెట్టించిన సుహాస్ తర్వాత హిట, సెకండ్ కేసులో విలన్ గా క్రూరత్వం చూపించాడు. ఆ తర్వాత ఈ ఏడాది మొదట్లో రైటర్ పద్మభూషణ్' సినిమాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. తాజాగా కేబుల్ రెడ్డి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యారు. ఈ సినిమాకి సుహాస్ స్నేహితుడు శ్రీధర్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ సినిమాలో సుహాస్ సరసన షాలిని కొండేపూడి నటిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ మూవీకి మహిరెడ్డి పండుగల సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ చిత్రానికి స్మరణ్ సాయి మ్యూజిక్ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు. కాగా, ఈ మూవీ నుంచి తాజాగా సుహాస్ ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. మూవీ టైటిల్ లాగానే, ఫస్ట్ లుక్ కూడా చాలా డిఫరెంట్ గా ఉంది. కేబుల్ రెడ్డి నవ్వులతో మీ గుండెకి కనెక్షన్ ఇచ్చేస్తాడు అంటూ క్యాప్షన్ కూడా జోడించారు. పోస్టర్ ను బట్టి సుహాస్ ఈ సినిమాలో కేబుల్ ఆపరేటర్‌గా పని చేయనున్నట్లు తెలుస్తోంది. ఆయన వెనక చాలా టీవీలు ఉన్నాయి. ఒక్కో టీవీలో ఒక్కో ప్రోగ్రాం టెలికాస్ట్ అవుతోంది. క్రికెట్, సినిమా, సీరియల్ ఇలా అన్నీ చూపించారు. ఈ మూవీని వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మూవీతో మరోసారి సుహాస్ హిట్ కొట్టడం పక్కా అనే ధీమాతో ఉన్నారు. ఇదిలా ఉండగా, సుహాస్ చేతిలో మరో సినిమా కూడా ఉంది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు అనే సినిమాలోనూ హీరోగా నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై ఈ మూవీ తెరకెక్కుతోంది. ఈ మూవీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నీ వెంటే నేను" అంటున్న

# "సినీబజార్"



ఇద్దరు సాఫ్ట్వేర్ ఇంజినీర్లు హీరోహీరోయిన్లుగా పరిచయమవుతున్న విభిన్న ప్రేమ కథా చిత్రం "నీ వెంటే నేను". శ్రీవెంకట సుబ్బలక్ష్మి మూవీస్ పతాకంపై అన్వర్ దర్శకత్వంలో వెంకట్రావు మోటుపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రంతో బాలు - స్నేహ హీరోహీరోయిన్లుగా ఇంట్రడ్యూస్ అవుతున్నారు. వీరిద్దరూ స్వతహా సాఫ్ట్వేర్ ఇంజినీర్లు కావడం విశేషం. ప్రేమలోని కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ క్లీన్ లవబుల్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఈ చిత్రం "సినీబజార్" (అఏఔఇఃంజిజింఖీ) అక్టోబర్ 6న ప్రపంచవ్యాప్తంగా 177 దేశాల్లో విడుదల కానుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిర్మాత వెంకట్రావు, హీరో బాలు, హీరోయిన్ స్నేహ, సినీ బజార్ అధినేత రత్నపురి వెంకటేష్ భాస్కర్ పాల్గొన్నారు. నిత్యా నాయుడు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.సినీబజార్ సి.ఇ.ఓ రత్నపురి వెంకటేష్ భాస్కర్ మాట్లాడుతూ... "నీ వెంటే నేను" చిత్రంతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తుండడం చాలా ఆనందంగా ఉంది. పైరసీకి ఎట్టి పరిస్థితుల్లో తావులేని విధంగా సినీ బజార్ ను తీర్చిదిద్దాం" అన్నారు. "నీ వెంటే నేను" వంటి క్లీన్ ఎంటర్టైనర్ తో పరిచయం అవుతుండటం పట్ల హీరో బాలు, హీరోయిన్ స్నేహ సంతోషం వ్యక్తం చేశారు. వెంకట్రావు, గణేష్ ఇతర ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రానికి పి.ఆర్.ఓ: ధీరజ్ - అప్పాజీ, ఎడిటర్ : శంకర్ బోలం, సంగీతం: శశాంక్ భాస్కరుని, నిర్మాత: వెంకట్రావు మోటుపల్లి, ఛాయాగ్రహణం - దర్శకత్వం: అన్వర్, "సినీబజార్" విడుదల!!

# ఇది ఎలక్షన్ టైం

## అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్లు ఉంటాం








- బోడుప్పల్ నాలుగవ డివిజన్ లో అక్రమ నిర్మాణం
- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో రోజురోజు పెరిగిపోతున్న అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి కూడా చూడని మున్సిపల్ అధికారులు

**బోడుప్పల్ (ప్రశ్న న్యూస్)** ఎలక్షన్ టైం వస్తుంది ఎవరైనా అక్రమ అక్రమ నిర్మాణాలు చేసుకోండి చూసి చూడనట్లు వదిలేస్తాం అన్నట్లుగా మారింది రాష్ట్రవ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు. కాసులు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడమే టౌన్ ప్లానింగ్ అధికారుల డ్యూటీ గా మారిందన్న విమర్శలు వస్తున్న మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్పందించక పోవడంతో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో ఓప్రజా ప్రతినిధి అండతో అక్రమ షెడ్ నిర్మాణాలుమున్సిపల్ ఆదాయానికి భారీగా గండి పడుతున్న అక్రమా నిర్మాణాలు పై ఎలాంటి చర్యలు ఉండదు ఎందుకంటే ఇది ఎలక్షన్ టైం కాబట్టి అని జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బంది వ్యవహరించడం విస్మయాన్ని కలిగిస్తుంది.

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నాలుగో డివిజన్ పరిధిలోని బంగారు మైసమ్మ గుడి నుండి చెంగచెర్ల పోయే దారిలో వివేక్ నగర్ కాలనీలో ఏదేచ్ఛగా అక్రమ షెడ్డు నిర్మాణం జరుగుతుంది.బోడుప్పల్- చెంగిచెర్ల ప్రధాన రహదారి కి సమీపంలో జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ నాయకుడి అండదండలతో షెడ్డు నిర్మాణం సాగుతుందని,అందుకే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని కేవలం మామూళ్లకే పరిమితమైనరని రోజు రోజుకి అక్రమ నిర్మాణాలతో కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండిపడుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే ఒక సామాన్యుడు చిన్నపాటి ఇల్లు కట్టుకుంటే ఎలాంటి అనుమతి తీసుకోలేదు అంటూ తక్షణమే వాటిపై చర్యలు తీసుకొని కూల్చివేతలు చేసే అధికారులు ఇప్పుడు ఇంత భారీగా అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతుంటే వాళ్లపై చర్యలు ఎందుకు తీసుకోరు లంచాలే కారణమా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సామాన్యులకు ఒక న్యాయం బడా బాబులకు మరో న్యాయమా అంటూ ప్రజలు ఆగ్రహం చెందుతున్నారు.ఇప్పటికైన బోడుప్పల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## అసెంబ్లీలో మీసం తిప్పి రెచ్చగొట్టిన బాలయ్య

# తొడకొట్టి బదులిచ్చిన బియ్యపు మధుసూదన్

(వెంపటి విజయ్ కుమార్ - ప్రశ్న న్యూస్)





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ఆసక్తికరమైన పరిణామం జరిగింది. సాక్షాత్తు శాసనసభ సాక్షిగా ఓ ఎమ్మెల్యే మీసం తిప్పితే, మరో ఎమ్మెల్యే తొడకొట్టారు. బయటకు రా చూసుకుందాం అంటూ సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకున్నారు. శాసనసభ సమావేశాలు మొదలైన కాసేపటికే అధికార, ప్రతిపక్షాలు మధ్య హాట్ హాట్ వాతావరణం నెలకొంది. తొలుత హిందుపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, మంత్రి అంబటి రాంబాబుల మధ్య మాటల తూటాలు పేలాయి. చంద్రబాబునాయుడు అరెస్టుపై చర్చ చేయాలని టీడీపీ ఎమ్మెల్యేలు పట్టుబట్టారు. సభలో నానాయాగి చేశారు. దీనిపై వాయిదా తీర్మానానికి తెలుగుదేశం నేతలు పట్టుబట్టి స్పీకర్ పోడియాన్ని చుట్టేశారు. ఈ క్రమంలోనే టీడీపీ, వైసీపీల నేతల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తింది. టీడీపీ సభ్యుల ఆందోళనల మధ్య ఎమ్మెల్యే బాలకృష్ణ మీసం తిప్పారు. దీంతో వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి బాలయ్యను చూస్తూ తొడగొట్టడం అసెంబ్లీలో సంచలనంగా మారింది. మరోవైపు మీసాలు సినిమాల్లో తిప్పుకోవాలని, సభలో కాదని బాలయ్యకు అంబటి హితవు పలికారు. అంతలోనే రా చూసుకుందాం అంటూ బాలకృష్ణను సవాల్ చేయడంతో సభ వేడెక్కింది. ఈ సందర్భంగానే వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, బాలకృష్ణను చూస్తూ తొడకొట్టి సవాల్ విసిరారు. దీంతో బాలకృష్ణకు వ్యతిరేకంగా వైసీపీ పోడియం వద్ద నిరసన తెలుపగా, సభ పది నిమిషాలు వాయిదా పడింది. అనంతరం మళ్లీ కొనసాగింది.

## ఒకటి, రెండు రోజుల్లో చంద్రయాన్ యాక్టివ్



**బెంగళూరు (ప్రశ్న న్యూస్) :** చంద్రయాన్ - 3 విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ లు నిద్రలోంచి మేల్కొంటాయా లేదా అని ఇస్రో శాస్త్రవేత్తలు చాలా ఆతృతగా ఎదురు చూస్తున్నారు. వీరితో పాటు దేశ ప్రజలంతా.. చాలా ఆసక్తిగా చంద్రయాన్ - 3కి సంబంధించిన విషయాలను తెలుసుకుంటున్నారు. అయితే చంద్రుడిపై మైనస్ 200 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను ఎలక్ట్రానిక్ పరికరాలు తట్టుకోవడం, రీఛార్జి కావడంపైనే ఆధారపడి ఉంది. అవి మళ్లీ రీఛార్జ్ అయితేనే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ లు నిద్రావస్థ నుంచి మేల్కొని మళ్లీ పని చేస్తాయి. చంద్రయాన్-3 దిగిన శివ్ శక్తి పాయింట్ వద్ద పగటి సమయం ముగిసి చీకట్లు అలముకోవడంతో ఇస్రో ఈ నెల 2, 4 తేదీల్లో ల్యాండర్, రోవర్‌లను నిద్రాణ స్థితిలోకి మళ్లించింది. జాబిల్లి దక్షిణ ధ్రువంపై కాలుమోపిన వాటిని 14 రోజులు పని చేసేలా తయా రు చేశారు. ల్యాండింగ్ ప్రాంతంలో సూర్యోదయం మరో రెండు రోజు లు వేచి చూడాల్సి ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే ఈనెల 22వ తేదీన రోవర్, ల్యాండర్లను మేల్కొలిపేందుకు ప్రయ త్నిస్తామని వివరించారు. నిద్రావస్థలోకి వెళ్లక ముందే చంద్రుడిపై సౌత్ పోల్ పై తిరుగుతూ పరిశోధనలు చేస్తున్న ప్రజ్ఞాన్ రోవర్... చంద్రుడి పొరల్లో ఉన్న కెమికల్ ఎలిమెంట్స్, ఖనిజాలను కనుగొంది.

# కాప్రా మున్సిపల్ పరిధిలో జోరుగా

# అక్రమ నిర్మాణాలు

- మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు
- కార్పొరేటర్ల కనుసన్నల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు
- ఏఎస్ రావు నగర్ డివిజన్ భావనాఋషిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు
- లంచాలు తీసుకుని అటువైపు చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు, న్యాక్ ఇంజనీర్లు
- జోనల్ కమిషనర్ కను సైగల్లో అక్రమ నిర్మాణాల జోరు.?













**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా మున్సిపల్ పరిధిలోని కాప్రా,ఏఎస్ రావు నగర్ ,చర్లపల్లి ,హెచ్.బి కాలనీ డివిజన్లలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలే,ప్రభుత్వ ఖజానాకులక్షల్లో గండికొడుతున్నారు. అక్రమ సంపాదనకు అలవాటుపడిన టౌన్ ప్లానింగ్ అధికారులు ,కార్పొరేటర్ల అనుచరగణంతో డీల్ కుదుర్చుకొని తమ జెబులు నింపుకొంటున్నారని స్థానికుల అనిపిస్తున్నారు. షెడ్డుకు ఒకరేటు,పెంట్ హౌస్ కు ఒకరేటు, ఎక్స్ట్రా ఫ్లోర్ కు ఒక రేట్ గా నిర్ణయించి నిర్మాణ దారునివద్ద వసూల్ చేసి మధ్యవర్తుల (బ్రోకర్ల) సహాయంతో డబ్బులు దండుకుంటున్నారు. ఒకవేళ పిర్యాదులు అందితే తూతూ మంత్రంగా నోటీసులు పంపిస్తారు లేదా కొద్దిగా హడావిడి చేసి చిన్నపాటి కూల్చివేతలతో మమా అనిపిస్తారు టౌన్ ప్లానింగ్ అవినీతి అధికారులు ఎందుకంటే నిర్మాణదారుడు బయపడి మున్సిపల్ ఆఫీసుకు వచ్చి సెటిల్ చేసుకోవాలి కదా అప్పుడు మళ్ళీ ఆనిర్మాణం పూర్తవుతుంది. ఇది కాప్రా మున్సిపల్ పరిధిలో జరిగే నిరంతర ప్రక్రియ ఇందులో ఎలాంటి మార్పు లేదు. చైన్, మెన్ లు, న్యాక్ ఇంజనీర్లు, టౌన్ ప్లాన్ సెక్షన్ ఆఫీసర్ రామచందర్ కు డబ్బులు ఇస్తే చాలు ఎంతటి అవినీతికైనా ఇల్లు తెగబడి పోతారు డబ్బే వీళ్లకు ప్రధానం నోరూల్స్. అయిన జోనల్ కమిషనర్ల కు, జిహెచ్ఎంసి కమిషనర్ కు అవినీతి అక్రమాలపై స్పందించనప్పుడు టౌన్ ప్లానింగ్ ఏసీపి, సెక్షన్ ఆఫీసర్లు ఎందుకు స్పందిస్తారు.? ఉన్నత అధికారులకే అవినీతి, అక్రమ నిర్మాణాల కట్టడిపై చిత్తశుద్ధి లేనప్పుడు కింద స్థాయి అధికారులకు లంచాలపై మోజు ఉండడం తప్పు కాదు కదా అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైన మున్సిపల్ మంత్రి కేటీఆర్ స్పందించి అక్రమ కట్టడాలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588